నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

బుధవారం 17 మే 2023 | 1

దంచికొడుతున్న ఎండలు...బెంబేలెత్తుతున్న ప్రజలు



నవతెలంగాణ-మంగపేట

మండలంలో మంగళవారం పెరిగిన తీవ్ర ఉష్ణోగ్రతలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎండ తీవ్రతకు వడదెబ్బకు గురవుతుండగా మంగళవారం మంగపేటలో రికార్డు స్థాయిలో 46 నుండి 48 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదయ్యింది. మండలంలోని అన్ని ప్రాంతాల్లో 45 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదు కాగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ ఎండలు మరో 3 రోజులు తీవ్రస్థాయిలో ఉండి ఎండలు, వడగాల్పులు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ 46 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో 3 రోజులు తీవ్రస్థాయిలో ఎండలు, వడగాల్పులు ఉంటాయని ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

డెంగ్యూ నివారణ పట్ల అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-మంగపేట

జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కారం నిఖిల్ సిబ్బంది మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ పగటిపూట కుట్టే దోమల వల్ల వచ్చే డెంగ్యూ జ్వరానికి బలికాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిస్తూ ప్లకార్డులు చేబూని చేస్తూ గ్రామంలో పర్యటించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణపల్లి గ్రామంలోని పలు వీధుల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎంలు అరుణ, సోమలక్ష్మి, సీతారావమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే అధికారం

ప్రతిపక్షాల ఝూటా మాటలు నమ్మొద్దు
మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

ఎవరెన్ని మాయమాటలు చెప్పినా వచ్చే ఎన్నికల్లో అధికారం మళ్ళీ బీఆర్ఎస్‌దేనని సర్వేలన్నీ బీఆర్ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయని, పాలకుర్తి నియోజకవర్గంలోనూ తనదే గెలుపని, 80వేల మెజార్టీ గ్యారంటీ అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడించారు. మంగళవారం తొర్రూరు మున్సిపల్ కేంద్రంలో పలు వార్డులకు సంబంధించి పార్టీ శ్రేణులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడారు. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ లాంటి మూర్ఖులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రతిపక్షాల ఝూటా మాటలు నమ్మొద్దు అని రాబోయే ఐదేండ్లల్లో కావాల్సిన అభివృద్ధికి ప్రణాళికలు ఇప్పుడే రూపొందించుకుందాం అన్నారు. జనరంజక పాలన చేస్తున్న సీఎం కేసీఆర్కు ఉ జనమంతా అండగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా నిరుద్యోగ భృతి ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. రూ.500కు మించి ఎక్కడైనా పెన్షన్ ఇస్తున్నారా, రూ.2వేలకు మించి రైతు బంధు తరహాలో పెట్టుబడి కి నిధులు ఇస్తున్నారా ఆలోచించుకోవాలని హితవు పలికారు. బిజెపి అధికారంలోకి రాగానే రూ.200కు గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి రూ.1200 చేశారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు విపరీతంగా పెంచారని విమర్శించారు. వారే నేడు ధరలు తగ్గించాలని ధర్నాలు చేస్తుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రముఖ చారిత్రక, అధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా పాలకుర్తి, వల్మిడి, బమ్మెరలు మారుతున్నాయని అన్నారు. ఒక్క తొర్రూరు పట్టణాన్నే రూ.200 కోట్లతో అభివద్ధి చేశామని తెలిపారు. అభివద్ధిలో పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రానికి, దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వివరించారు.



తొర్రూరు పట్టణానికి మంత్రి వరాలు..

తొర్రూరు పట్టణాన్ని మున్సిపాలిటీ, డివిజన్ కేంద్రం చేసుకున్నామని, రూ.152 కోట్లతో అభివద్ధి, సంక్షేమ పనులు పూర్తి చేసుకుంటున్నామని మంత్రి తెలిపారు. రూ.25కోట్ల సిఎం కెసిఆర్, రూ.25 కోట్లు మంత్రి కెటిఆర్‌లు ఇచ్చారని, వాటితో కలిపి రూ.200 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. రూ. 4 కోట్లతో ట్యాంక్ బండ్ తరహాలో పెద్ద చెరువును రూపుదిద్దుతామని,. రూ. 25 కోట్లతో తొర్రూరులో 24 గంటల పాటు నిరంతర మంచినీరు అందేవిధంగా చేస్తామని, ఈ పనులన్నీ రానున్న మూడు నెలల్లోనే పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్నాం అని వివరించారు. కమ్యూనిటీ హాల్స్ వంటి కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పూర్తి చేయాలని అదేశించారు. కార్యకర్తలను కాపాడుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల వీరనారి ఐలమ్మ నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని జనగామ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజాప్రతినిధులది కాదా..అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో పట్టాలిచ్చిన లబ్ధిదారులు ఎనిమిది ఏళ్లుగా పట్టణంలో అద్దె ఇండ్లల్లో నివసిస్తున్నారని అన్నారు. బాణాపురం ఇందిరమ్మ మూడో విడత కాలనీలో ప్రస్తుతం నివసిస్తున్నారని వారికి కనీసం మౌలిక సదువులు కల్పించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలు చీకట్లో నిద్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, అధికారులు చొరవ తీసుకొని వారికి కరెంటు సౌకర్యం మంచినీరు పట్టా ఉన్నవారికి ఇంటి నెంబర్లు వేయాలని అన్నారు. పాలకవర్గాలకు ఓట్లప్పుడు ఉన్న శ్రద్ధ ప్రస్తుతం ప్రజా సమస్యలపై లేదన్నారు. అనేక సందర్భాల్లో అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. మౌలిక వసతులు కల్పించకపోతే ప్రజలు వివిధ రూపాల్లో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సభ్యులు ఎర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, చుంచు విజేందర్, పోతుకునూరి ఉపేందర్, పోరాట కమిటీ అధ్యక్షులు కళ్యాణం లింగం, పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, పల్లె లలిత, శాఖ కార్యదర్శులు బూడిది అంజమ్మ, చీర రజిత, రమావత్ మిత్యా నాయక్, ఎండి గౌసియా, దామెర అబ్రహం లింకన్, కుమ్మగాని రాజు, ఎర్ర రజిత, వెంకటేష్, జయ శాంత, వినోద్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు

జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని అంబేడ్కర్ సచివాలయం నుండి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, డీజీపీ అంజనీ కుమార్,రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, పోలీస్ శాఖ ఉన్నత అధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై వ్యవసాయ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ములుగు జిల్లా సమీకత కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. వచ్చే వానాకాలం వివిధ పంటలు కింద అవసరాల కోసం 18 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో తగు చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల నుండి విత్తనాలు కొనుగోలు చేసే రైతులు బిల్లు షీట్ తప్పకుండా పొందాలన్నారు. ప్రతి మండలంలో ఒక ఫర్టిలైజర్ షాపును వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో మిర్చి వరి విత్తనాల పట్ల వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు అవగాహన సదస్సులు ఈనెల శుక్రవారం 19న రైతు వేదికలో నిర్వహించాలన్నారు.పోలీస్ శాఖ నుండి సిఐ, ఎస్ఐ లను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 184 ఫెర్టిలైజర్ షాపులకు ప్రతిరోజు మ్యాండేటరీగా ట్రేడర్స్ షాపులు వివరాలు గ్రూప్లో తెలియజేయాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, వ్యవసాయ శాఖ కోఆర్డినేటర్ శ్రీపాల్ యం ఏ ఓలు చరణ్, జితేందర్ రెడ్డి, పి హరిధర్ ఏవో కళ్యాణి, బి వినయ్, సుప్రజన్న జ్యోతి సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డీడీలు ఎందుకు కట్టిస్తున్నారు ?

జూన్‌లో చలో హైదరాబాద్ : జీఎంపీఎస్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గొర్రెలు ఎప్పుడిస్తారో స్పష్టమైన తేదీ చెప్పకుండా ప్రభుత్వం గొల్లకురుమలతో డీడీలు ఎందుకు కట్టిస్తుందని, దీనివల్ల ప్రభుత్వం గొల్లకురుమల ఆగ్రహానికి గురికాక తప్పదని జీఎంపీఎస్ జిల్లా కమిటీ హెచ్చరించింది. మంగళవారం హనుమకొండ రాంనగర్‌లోని సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గొల్లకురుమల చేత డిడిలు కట్టించి అప్పులపాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలస్యం చేసినకొద్ది ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఆరు నెలల క్రితం డిడిలు తీసిన వారికి ఇప్పటి వరకు గొర్రెలివ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. ఇప్పుడు నెల రోజుల్లో మళ్లీ జిల్లా వ్యాప్తంగా హడావిడి చేసి 1338 మంది తోని డిడిలు తీయించారని అన్నారు. జిల్లాలో ఏ గ్రామంలో ఎవరికి ముందు పంపిణీ చేస్తారనే కనీస ప్రణాళిక లేకుండా అందరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు పాత పద్దతిలోనే దళారులతో గొర్రెలు పంపిణీ చేయిస్తూ, జిల్లాలో రెండో విడత లో 7338 మంది రాష్ట్రవ్యాప్తంగా 3.5లక్షల మంది మిగిలి ఉన్నారన్నారు. ఇందులో 1338మంది తో డిడిలు తీయిస్తే ఎన్నికలు వచ్చేలోపు గొర్రెల పంపిణీ సాధ్యపడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2017 లో మిగిలిన డీడీలు మాత్రమే అడుగుతుందంటే ఇప్పుడు కట్టిన వారి సంగతేందో చెప్పాలని డిమాండ్ చేశారు. మునుగోడులో చేసినట్లు రాష్ట్రవ్యాప్తంగా నగదు బదిలీ చేపట్టాలన్నారు. ఇప్పటికే దశలవారిగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులకు, శాసన సభ్యులకు మెమోరాండాలు ఇచ్చామని అన్నారు. వారి నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. మరో వారం రోజుల్లో గొర్రెల పంపిణీ ప్రారంభించకుంటే ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. అలాగే జూన్ లో ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు ఈ సమ్మయ్యవేల్పుల రమేష్, బండి పర్వతాలు ముద్దం సాంబయ్య, మేకల సాంబరాజు, కాడబోయిన రమేష్, పోటు రాజ్ కుమార్, గోదాల సంపత్, బండారు నారాయణ, ఎల్లబోయిన రవీందర్, యాకయ్య, శ్రీకాంత్, నరసయ్య, చిన్న రాజు,చేరాలు,బి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం మోపి అరికట్టాలి

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలలో నకిలీ విత్తనాల విక్రయాలను ఉక్కుపాదంతో అరికట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, పోలిస్‌శాఖ ఉన్నత అధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై వ్యవసాయ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులతో వీడియో నిర్వహించారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గడిచిన 9 ఏళ్లలో వ్యవసాయ రంగానికి దాదాపు రూ.4.5 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని, రైతులకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించడంతోపాటు పంట దిగుబడి అధికంగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు, ఎరువులను స్టాక్ ఉంచుకోవాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించి పక్క రాష్ట్రాల నుండి వచ్చే నకిలీ విత్తనాలు, ఎరువులపై దష్టి పెట్టి పకడ్బందీగా నియంత్రించాలని అన్నారు. దేశంలో ఉన్న విత్తన అవసరాలలో దాదాపు 60శాతం తెలంగాణ నుంచి సరఫరా చేస్తున్నామని, దేశానికి విత్తన బండాగారంగా తెలంగాణ ఆవిర్భవించిందని తెలిపారు. నకిలీ విత్తనాల ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి నిఘా పెంచాలని తెలిపారు. పత్తి నకిలీ విత్తనాలను బట్ట సంచులలో తీసుకొని వస్తున్నారని, హెచ్‌టి కాటన్ పట్ల చట్టబద్ధమైన ఆమోదం లేదని, వీటిపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. వానాకాలం వివిధ పంటలు కింద అవసరాల కోసం 18 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. జిల్లాలో ఉన్న టాస్క్ ఫోర్స్ బందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అనుమానిత ప్రదేశాలలో వెంటనే సాంపిల్స్ చెక్ చేయాలని ఆదేశించారు. విత్తన డీలర్లు దుకాణాల్లో తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీల సమయంలో గడువు తేది ముగిసిన విత్తనాలు అమ్మడం, లైసెన్స్ లేకుండా విక్రయాలు చేపట్టడం, హెచ్.టీ పత్తి విత్తనాల అమ్మకం, లైసెన్స్ ఇతరులకు అందించి విక్రయాలు చేపట్టడం, నకిలీ విత్తనాల ఉండటం వంటి అంశాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

సీఎం కప్-2023 క్రీడా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా సంబరాలు పేరుతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్-2023 క్రీడా పోటీలను మంగళవారం హన్మకొండ లోని జేఎన్ఎస్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి జ్యోతి ప్రజ్వలన చేసి ఫుట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్‌క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిని విధిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతేకాక తెలంగాణకు పేరు తీసుకుస్తున్న క్రీడా కారులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో పోత్సహిస్తున్నారన్నారు. కాగా, క్రీడలను ప్రారంభించిన అనంతరం డిప్యూటీ చైర్మన్, మేయర్ క్రీడాకారులతో కలిసి ఫుట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో, ఆడి వారిని ఉత్సాహపరిచారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులు,



పీఈటీలకు సూచించారు. క్రీడల నిర్వహణలో భాగంగా ఆయా క్రీడాంశాల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, డివైఎస్ఓ అశోక్, డిప్యూటీ కమిషనర్ జోనా, ఏసిపి కిరణ్‌కుమార్, ఆర్ఓలు యుసుఫోద్దిన్, శ్రీనివాస్‌తోపాటు పీడీలు, పీఈటీలు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

వేతన ఒప్పంద ఆలస్యం వారిదే...

సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందారసింహారావు

నవతెలంగాణ- కోల్ బెల్ట్

వేతన ఒప్పంద ఆలస్యానికి కేంద్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం, అధికారుల సంఘం కల్పించిన ఆటంకాలే కారణమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే-5 గనిలో ఆ సంఘం భూపాల్ పల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. జనవరి 3న జరిగిన 19శాతం అగ్రిమెంట్ తర్వాత మూడున్నర నెలలు సమావేశానికి అభ్యంతరం ఏర్పడిందని దానిని యూనియన్ తిరస్కరించాయని అన్నారు. ఆ తర్వాతనే తొమ్మిదో సమావేశంలో ఐదు జాతీయ సంఘాలు పాల్గొని కొన్ని అలవెన్స్ లను పరిష్కరించుకోవడం జరిగిందని అన్నారు. ఇంకా 90 అంశాలకు పైగా చర్చలు జరిపి పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఇందులో అలవెన్సులు తోపాటు లీవులు, ఎల్టిసిలు, దిగిపోయిన కార్మికుల మెడికల్ స్కీము, పెన్షన్స్ స్కీమ్, పనిచేస్తున్న కార్మికుల కేడర్ స్కీములు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, కాంటాక్ట్ కార్మికుల మినిమం జీతభత్యాల విషయాలు చర్చించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ నెల 19న జరిగే సమావేశంలో దాదాపు పూర్తిస్థాయిలో అగ్రిమెంట్ చేయటానికి సిఐటియు చొరవ చూపుతుందని యజమాన్యం సహకరించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. అలవెన్స్‌లపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని ఏప్రిల్ 18న అన్ని యూనియన్లు మేనేజ్మెంట్ ను ఒప్పించగా, యూనియన్ లన్నీ మేనేజ్మెంట్ తో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని ఫ్రీజింగ్ ను ఎత్తివేశారని అసత్య ప్రచారాలు చేస్తున్నాయని అన్నారు. హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ చేస్తున్న అసత్య ప్రచారాలు నిరాధారమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాకులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ సింగరేణిని నిర్వీర్యం చేస్తున్నదని, బొగ్గు వెలికితీతలో అపార అనుభవంతో లాభాలు గడిస్తూ, అవార్డులు అందుకుంటున్న సింగరేణిని కాదని అదాని లాంటి బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అదే జరిగితే రానున్న 10,15 సంవత్సరాలలో సింగరేణి బోర్డు తప్ప సంస్థ మిగిలే పరిస్థితి లేదని



ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కోల్ ఇండియా బొగ్గు రేటు 4,500 కంటే ఒక్క పైసా పెంచకుండా అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వం అదాని బొగ్గు ను 18 వేలకు ఎలా మన దేశంలో అనుమతిస్తుందని అన్నారు. దేశ సంపదను లూటీ చేయడానికి మోడీ ప్రభుత్వం ఈ విధానాలను కొనసాగిస్తున్నదని మండిపడ్డారు. మనం తక్కువ ధరకు బొగ్గు ను ఇస్తున్నా కోలిండియా సింగరేణికి లాభాలతో పాటు అవార్డులు వస్తున్నా కూడా మనకు బ్లాకులివ్వకుండా ప్రైవేటు వారికి అదాని లాంటి సంస్థలకు కట్టబెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఖరితో సింగరేణి మనుగడకే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి వచ్చే విధంగా పెద్దన్న పాత్ర పోషిస్తూ అన్ని పార్టీలను, అన్ని యూనియన్లు కలుపుకొని పోరాటం చేస్తేనే సింగరేణి సంస్థ ఉంటుందని అన్నారు. లేదంటే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని వివరించారు. సింగరేణికి ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వ బకాయిలు కంపెనీ లెక్కల ప్రకారం మే వరకు రూ.15,500 కోట్లు చెల్లించాలని, లాభాల వాటా ప్రకటించి అందులో 30 శాతం కార్మికులకు చెల్లించాలని, సింగరేణిలో ఉన్న ప్రస్తుతం అండర్ గ్రౌండ్ మైన్స్ ఓపెన్ కాస్ట్‌గా పర్మిషన్ వచ్చిన పూసపల్లి, వీకే సెవెన్, తాడిచెర్ల బ్లాక్, ఖాసిపేట టు బ్లాకులను ప్రైవేటు వారికి ఇవ్వకుండా సింగరేణికే అప్పగించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెంచ ఐలయ్య, ఏసుబాబు పాల్గొన్నారు.



పసి పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

పసిపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్ లో రెండవ అంతస్తులో త్వరలో ప్రారంభం కానున్న నవజాత శిశువు సంరక్షణ కేంద్రాన్ని సంబంధిత వైద్య అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సంరక్షణ కేంద్రంలో కావలసి మౌళిక సదుపాయాలు వైద్యానికి సంబంధించిన పరికరాలు ఏ మేరకు అవసరం ఉన్నాయో వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యుత్, తాగు నీరు, వెంటిలేషన్ పిల్లల వైద్యానికి సంబంధించి పనిచేసే నర్సులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలన్నారు. రాబోయే వర్షా కాలానికి ఉరుములు పిడుగులతో కూడిన వర్షాలు కురిస్తే విద్యుత్ సరఫరా అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాక బాలింతలు నవజాత శిశువుల ఆరోగ్యం అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కషి చేయాలన్నారు. అనంతరం జిఎంఆర్ ట్రస్ట్ ద్వారా మధ్యాహ్న ఉచిత భోజన నాణ్యత ను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం డీఎంహెచ్ఓ కార్యాలయంలో వైద్య సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్యులు కింది సిబ్బంది ఆన్లైన్ డాటాను పొందిపరచడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొత్తగా నియమించబడ్డ స్టాఫ్ నర్స్, సహాయకులకు నెల రోజుల పాటు హైదరాబాద్ లో శిక్షణ ఇప్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వంద పడకల ఆసుపత్రి సూపర్డెంట్ జీడి తిరుపతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనసరి శ్రీరామ్, ఎంసిహెచ్ పిఓ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అన్వేషిని, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ శ్రీదేవి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు

సాజిదా బేగం ఎంపిపీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

నేటి నుండి మండల వ్యాప్తంగా ఈనెల 23 వరకు అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎంపిపి సాజిదా బేగం తెలిపారు. మంగళవారం మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ సాజిదా బేగం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతిరోజు డ్రైనేజీలు క్లీన్ చేయడం పిచ్చి మొక్కలు తీసివేయడం వంటి ఏదో ఒక రకమైన పారిశుధ్య కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహిస్తుంటారని అన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా వారోత్సవాలను పంచాయితీ అధికారులు సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు కార్యక్రమాలను పరిశీలిస్తుంటారు కాబట్టి తప్పనిసరిగా ఈ వారోత్సవాలను నిబద్ధతతో విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు.



2వ రోజు ఘనంగా సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ -తాడ్వాయి

రెండవ రోజు ఘనంగా సీఎం కప్ క్రీడలు ముమ్మరంగా జరిగాయి. కబడ్డీ క్రీడలను ఎంపీపీ గొంది వాణిశ్రీ, ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య లు ప్రారంభించారు. హెూరా హెూరీగా కబడ్డీ క్రీడలు ముమ్మరంగా సాగాయి. ప్రథమ బహుమతి గెలుపొందిన కబడ్డీ తాడ్వాయి టీంకు, ద్వితీయ బహుమతి గెలుచుకున్న దామెర్వాయి టీం క్రీడాకారులకు షీల్డు సర్టిఫికెట్లు మొదటి స్థానం గెలిచిన వారికి రూ.2000, రెండవ స్థానం గెలిచిన టీంకు రూ.1500 నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని, ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ టోర్నీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్క యువ ఆటగాడు ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి, ఎంపీఓ శ్రీకాంత్, ఫిజికల్ డైరెక్టర్ (పీడీ)లు మదన్మోహన్ గడ్డం లక్ష్మీనారాయణ, తోలెం సమ్మయ్య, మంకిడి స్వామి, సునీత, పుష్పలత, సతీష్, మున్వర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రవరంలో పోలీసుల దాడులు

బెల్లం, పటిక స్వాధీనం, అదుపులో ఐదుగురు



నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని వీరభద్రవరం సమీపంలోని అటవీ ప్రాంతంలో గుడుంబా స్థావరాలు గా ఏర్పాటు చేసి గుడుంబా తయారు చేస్తున్నారు అనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై కె.తిరుపతిరావు ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 4000 లి. బెల్లం పానకం ,300 కిలోల బెల్లం , 50 కిలోల పటిక ను స్వాధీనం చేసుకున్నారు.5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ఎక్సయిజ్ అధికారుల కు అప్పగించినట్లు ఎస్సై వివరించారు.

సొసైటీ చైర్మెన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి విరాళం అందజేత



నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గౌడ కులస్తుల ఆహ్వానం మేరకు మంగళవారం గణపురం సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి హాజరై శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడికి రూ-10,016 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

క్రీడా స్ఫూర్తిని చాటిన ప్రోత్సాహకులు



నవతెలంగాణ-గోవిందరావుపేట

సీఎం కప్-2023 క్రీడా పోటీల్లో భాగంగా మండలం నుండి పలువురు ప్రోత్సాహకులు క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. మంగళవారం మండల కేంద్రం లోని బాలికల ఉన్నత పాఠశాలలో రెండవ రోజు సీఎం కప్ పోటీలను సీఎం కప్ క్రీడ మండలి చైర్మన్, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సీఎం కప్ క్రీడల్లో వాలీబాల్ కబడ్డీ కోకో విభాగాల్లో ప్రథమ బహుమతి సాధించిన ఒక్కో జట్టుకు రూ.5000 చొప్పున రూ.15 వేలు ప్రోత్సాహకాన్ని మండలంలోని పస్రా పంచాయతీ రాంపూర్ గ్రామానికి చెందిన మెహర్ బ్రదర్స్ కాట్రగడ్డ సతీష్ కుమార్ సుధీర్ కుమార్ అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. స్థానిక ఎస్సై సీహెచ్ కరుణాకర్‌రావు క్రీడా స్ఫూర్తిగా ద్వితీయ బహుమతి వాలీబాల్ కబడ్డీ కోకో విభాగాలకు ఒక్కో జట్టుకు రూ.3వేల చొప్పున మొత్తం రూ.9000 ప్రకటించారన్నారు. తతీయ బహుమతిగా రూ.2000 చొప్పున రూ.6000 ప్రోత్సాహకాన్ని అందించేందుకు మండల స్పెషల్ ఆఫీసర్, డీఆర్‌డీఓ నాగ పద్మజ ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. ఎవరైనా క్రీడా స్ఫూర్తితో ముందుకు వస్తే వారి పేర్లను వేదిక వద్ద నమోదు చేయించుకోవాలని సూచించారు. నగదు క్రీడా ప్రోత్సాహకాలను ప్రకటించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

వికలాంగులకు చేయూతనివ్వాలి

ఎస్ఐ సీహెచ్ కరుణాకర్‌రావు



నవతెలంగాణ-గోవిందరావుపేట

వికలాంగులకు మానవత్వంతో ప్రజలు చేయూతనివ్వాలని ఎస్ఐ సిహెచ్ కర్ణాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని బుస్సాపురం గ్రామంలో వికలాంగ దంపతుల బతుకు దెరువు కోసం దాతలు నిర్మించిన కూల్ డ్రింక్ షాపును ఎస్సై ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. కొమ్మ కోమల-శ్రీనివాస్(భార్య భర్తలు ఇద్దరు వికలాంగులు)శివన్సీ కూల్ డ్రింక్ జనరల్ స్టోర్‌ను దాతల సహాయంతో నిర్మించుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. వికలాంగులకు చేయూత నివ్వడంతోపాటు ఆర్థిక అభివద్ధికి స్నేహితులు సంసాని మహేందర్ రెడ్డి,నిమ్మగడ్డ సతీష్,యర్ల గడ్డ నాగేశ్వరరావు,ఎండీ యూసఫ్,సుడి ఇంద్ర రెడ్డితో మాట్లాడి సుమారు రూ.లక్షతో షెడ్డు నిర్మించి ప్రారంభించుకుకోవడం శుభపరిణామం అన్నారు. వికలాంగులుకు చేయుతనివ్వడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాతలు ప్రతికంఠం రవీందర్, కంసాని మహేందర్ రెడ్డి,నిమ్మగడ్డ సతీష్,యార్లగడ్డ నాగేశ్వరరావు, యండి యూసఫ్,సుడి ఇంద్ర రెడ్డి,జిన్నా దినేష్ రెడ్డి,నెమలి బాలకష్ణ, సర్పంచ్ సింగం శ్రీలత చందు, ఉప సర్పంచ్ బెతి దేవేందర్ రెడ్డి, బండవల్లి సాంబయ్య, పాశం మాధవ రెడ్డి, యాదవ్ రెడ్డి, పాలెం యాదగిరి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

సామాజిక న్యాయ సేవా జిల్లా మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ



నవతెలంగాణ- తాడ్వాయి

మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ముందుండాలని సామాజిక న్యాయవేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ అన్నారు. మంగళవారం మండలంలోని బంధాల గ్రామపంచాయతీ పరిధి మహిళలతో అత్యవసర సమావేశమై మాట్లాడారు. కుటుంబ సభ్యులు వారి పిల్లల్లో ఆడ మగ అనే వ్యత్యాసం చూపెట్టకుండా సమానంగా ప్రోత్సహించాలని సూచించారు. మహిళలకు ప్రభుత్వం ఎన్ని అవకాశాలు కల్పించిన ఆదివాసి గిరిజన మహిళలకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగానే ఉందని అన్నారు. రాజ కీయంగా మహిళలను ఓటరుగానే ఉపయోగించుకుంటున్నారని మండిపడ్డారు. మహిళలకు రాజకీయంగా చైతన్యం వచ్చినప్పుడే మహిళ సాధికారత ఉంటుందని పేర్కొన్నారు. మహిళలు అందరూ గొప్ప విద్యావంతులై అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంధాల ఏజెన్సీ ఆదివాసి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వనాన్ని డీఆర్‌డీఓ సందర్శన



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని బొమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన బహత్ పల్లె ప్రకృతి వనాన్ని మంగళవారం డీఆర్‌డీఓ పురుషోత్తం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా వాచర్ల సహాయంతో నీటిని పట్టించాలని సూచించారు. నాటిన ప్రతి మొక్క బతికి ఉండేటట్లు గ్రామపంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మొక్కల పెంపకం పై సంతప్తి వ్యక్తం చేసి సర్పంచ్ ఓడేటి పద్మ రవీందర్ రెడ్డిని అభినందించారు. అనంతరం ఎక్కువ మొత్తం కూలీలు ఉపాధి హామీ పనులలో పాల్గొనేటట్లు కూలీలకు అవగాహన కల్పించాలని ఫీల్డ్ ఆసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్, ఈసీ ఏపీవోలకు సూచించారు. ఉపాధి హామీ ఏపీవో రమేష్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రాజు ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మత్, తదితరులు ఉన్నారు.

చర్చలకు అని పిలిచి ఇండ్లు కూలగొట్టారు




నవతెలంగాణ - ములుగు

చర్చలని పిలిచి ములుగు తాహసిల్దార్ సత్యనారాయణ స్వామి తమ ఇండ్లను కూల కొట్టించాడని బాధితులు అల్లూరి సుధాకర్, లెంకలపెల్లి స్వరూప, తుమ్మ చెంచు రెడ్డి, మాసు సరిత, బోయిని లలిత మంగళవారం రోధిస్తూ తెలిపారు. ములుగు వ్యవసాయ మార్కెట్ యార్డు పక్కన ఉన్న గృహాలకు సంబంధించి తమకు న్యాయం చేస్తానని తహసిల్దార్ చర్చలకు పిలిచి అరెస్టు చేపించి తమ ఇండ్లు కూల్చివేయించి నిరాశ్రయులను చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చిన చోటనే ఇండ్లు నిర్మించుకునే అవకాశం కల్పించి న్యాయం చేయాలని కోరారు. 20 ఏండ్ల క్రితమే హమాలీ పనిచేస్తూ అప్పులు చేసి స్థలం కొనుగోలు చేసి ఇండ్లు కట్టుకొని బతుకుతున్నామని, తమకు న్యాయం చేయాలని తహసిల్దార్‌ను కోరారు.

శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

ఇన్‌చార్జి జీఎంకు అధికారుల సంఘం వినతి



నవతెలంగాణ- కోల్‌బెల్ట్

ఇల్లందు ఏరియాలో జవహర్ ఖని ఓపెన్ కాస్ట్ రక్షణ అధికారి, ఇన్‌చార్జి మేనేజర్ శివప్రసాద్‌పై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకుడు సింగరేణి కార్మికులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి ఏరియా ఇన్‌చార్జి జీఎం బండి వెంకటయ్యకు మంగళవారం సింగరేణి అధికారుల సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎన్వి రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అంకితభావంతో పనిచేస్తున్న అధికారి శివ ప్రసాద్ ఆటలు సాగనీ యడం లేదనే నెపంతో డ్యూటీలో ఉన్న శివ ప్రసాద్ పట్ల దుర్భాషలాడాడని, ఇంటికి వెళ్లి బెదిరింపులకు, భౌతిక దాడికి పాల్పడడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. శ్రీనివాసరెడ్డి పై చర్యలు తీసుకోకుంటే ఏరియా ఆందోళనలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియాలోని అన్ని గనుల, డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులు విజయవంతం చేయాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాస్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జిల్లా అధ్యక్షుడు స్మరణ అధ్యక్షతన జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 24, 25, 26 తేదీ నుండి జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు కనీస మౌలిక వసతు లు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఫిట్నెస్ లేని బస్సులు, లైసెన్స్ డ్రైవర్లతో విద్యాసంస్థలు నడుపుతున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. 20 రోజుల్లో పాఠశాలు ప్రారంభం కాబోతున్నాయని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని వాటి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వివిధ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపుల పేరుతో క్లాసులు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ యంత్రాంగం పట్టించుకున్న పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సమ్మర్ సెలవులు ఇవ్వకుండా క్లాసులు నిర్వహిస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు, జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-రేగొండ

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యనారాయణరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం కలిగి ఉండి వివిధ మండలాల్లో ఇటీవల ప్రమాద వశాత్తు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు మంగళవారం రేగొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన బత్తిని కుమారస్వామి చిట్యాల మండలం పాశిగడ్డతండాకు చెందిన లౌడియా నవీన్ , గణపురం మండలం గాంధీనగర్ కు చెందినదల్ బంజల్ రాజు భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామానికి చెందినతాళ్లపల్లి సారయ్య ప్రమాదవశాత్తు వివిధ కారణాలతో మృతిచెందారు. కాగా, వారి కుటుంబ సభ్యులకు ఇటీవల కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ హైదరాబాద్ లో జరిగిన యువ సంఘర్షణ సభలో చెక్కులను అందజేశారు. ఆ చెక్కులను అందుకున్న బాధిత కుటుంబ సభ్యులకు ఈరోజు గండ్ర సత్యనారాయణ రావు, డిసిసి ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి అందజేశారు. అనంతరం జీఎస్సార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకొన్న ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ ఉంటుందని, సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలకు రూ.2లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కులతో ఆయా కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యిప్పకాయల నర్సయ్య, చిట్యాల మండల ప్రెసిడెంట్ గూట్ల తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంపటి భువన సుందర్, రేగొండ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ చంద్రమౌళి, సీనియర్ నాయకులు గూటోజు కిష్టయ్య, కోలేపాక సాంబయ్య గండితిరుపతి, మేకల భిక్షపతి, సూరం వీరేందర్, నరేందర్, రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




బాధిత కుటుంబానికి అండగా శ్రీరామకృష్ణ ట్రస్ట్

నవతెలంగాణ-మంగపేట


మండలంలోని రాజుపేట పెరకలకుంటకు చెందిన కొక్కెర నర్సింహారావు రోడ్డు ప్రమాదంలో మతి చెందగా ఆయన కుటుంబానికి శ్రీరామకష్ణ సేవా ట్రస్టు అండగా నిలిచింది. మంగళవారం వ్యవస్థాపక చైర్మన్ తన బంధంతో కలిసి నర్సింహారావు కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బియ్యం, నగదుతో పాటు నిత్యావసరాలను అందజేశారు. నిమ్మగూడెంకు చెందిన మద్దెల రాంబాబు రెండు సంవత్సరాలుగా క్యాన్సర్‌తో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి సైతం బియ్యం, నగదు, నిత్యావసరాలు అందజేసినట్లు తెలిపారు. అనంతరం నాగ రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని బాధితులు ఆపద సమయంలో తమను సంప్రదించాలని కోరారు. మద్దెల రాజేందర్, మద్దెల సమ్మక్క, మద్దెల భూపతిరావు, చౌలం రేవంత్, మద్దెల వెంకటేశ్వర్లు, పోలెబోయిన రాంబాబు, కొమరం రవి, ఊసం శ్రీను, మద్దెల పొట్టయ్య, రాంబాబు, సర్వేష్, భూపతి, సురేష్, శ్రావణ్, సునీల్, వినోద్, రేవంత్, రాజశేఖర్, కొర్స సమ్మయ్య, వాసం ఎర్రయ్య, కొర్స రాంబాబు, చీమల అశోక్, పాంద్ర రంజిత్, పాంద్ర విష్ణు, డబ్బుల నిరంజన్, చీమల ప్రశాంత్, చీమల సాంబ, చీమల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓఎస్డి కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ తనిఖీ



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా మావోయిస్టు ప్రభావిత ప్రాంతం అయినందున ప్రజలు వారి ప్రలోబాలకు లోను కాకుండా అభివృద్ధి పథంలో నడవడానికి ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు చేపట్టడంలో పోలీస్ శాఖ పాత్ర అతి ముఖ్యమైనదని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఆపరేషన్ విభాగం పనితీరును జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఎక్సప్లోసివ్స్ (ఎక్స్ప్లోసివ్)ను కనిపెట్టడంలో బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ విధివిధానాలు, ప్రతి ఒక్కరి పని తీరును పరిశీలించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ముమ్మర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఆపరేషన్స్ విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు మావోయిస్ట్లు అసాంఘిక కార్యక్రమాలు చేపడితే ఉక్కుపాదం తో అరికట్టాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, ఆర్ఐ ఆపరేషన్స్ కిరణ్ ఆర్, ఎస్ఐ గోపీచంద్, ఆర్ఎస్ఐ అశోక్, ఎస్ఐ సురేష్, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీం సిబ్బంది పాల్గొన్నారు.



ఎండి ఉమర్ కుటుంబానికి రూ.7 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రానికి చెందిన ఎండి ఉమర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం ఉమర్ కుటుంబాన్ని టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్ పరామర్శించి రూ.7000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఉమర్ మృతి బాధాకరమని అన్నారు. ఉమర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, పాలడుగు వెంకటకష్ణ, జెట్టి సోమయ్య, పెండెం శ్రీకాంత్, స్థానిక సర్పంచ్ లావుడియ లక్ష్మీ- జోగ నాయక్, జంపాల చంద్రశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా కరకట్ట నిర్మాణ పనులు

అడ్డుకున్న బాధిత రైతు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల మానేరు మీదుగా చెక్ డ్యామ్ నిర్మాణ పనులు చేపడుతున్న గుత్తేదారు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే తన భూమిలో అక్రమంగా మట్టి,ఇసుక డంపింగ్ చేయడమే కాకుండా చెక్ డ్యామ్ సైడ్ వాలును అనుకోని కరకట్ట నిర్మిస్తున్నట్లుగా గ్రామానికి చెందిన బాధిత రైతు రామిడి శ్రీనివాస్ వాపోయాడు. బాధిత రైతు తెలిసిన పూర్తి కథనం ప్రకారం తాడిచెర్ల రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 915లో రెండెకరాల ప్రభుత్వ పట్టా భూమిని తన తండ్రి, తాను గత నలభై సంవత్సరాలుగా పంట సాగు చేస్తూ జీవిస్తున్నట్లు చెప్పాడు. పదేళ్ల క్రితం టిఎస్ జెన్కో ఓసిపి ఉపరితలంలో సేకరించి పరిహారం ఇవ్వలేదన్నారు. ఇటీవల మానేరుపై చెక్ డ్యామ్ నిర్మాణం చేస్తున్న క్రమంలో గుత్తేదారు అక్రమంగా తన భూమిలో చెక్ డ్యామ్ వాల్ నిర్మాణం చేయడమే కాక కరకట్ట వేసేందుకు ప్రయత్నం చేయగా మంగళవారం జేసిబి పనులు అడ్డుకున్నట్టు తెలిపాడు. తన భూమికి పరిహారం చెల్లించాకే పనులు చేయాలని, లేదంటే చెక్ డ్యామ్ నిర్మాణ పనులు అడ్డుకుంటామని హెచ్చరించాడు. గుత్తేదారు బెదిరింపులకు గురిచేస్తూ, అక్రమంగా పనులు చేస్తే ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తానన్నారు..




అక్రమ పట్టాలు రద్దు చేయాలి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ప్రభుత్వ భూములకు ఇచ్చిన అక్రమ పట్టాలు వెంటనే రద్దు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్ అన్నారు. మంగళవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులతో కలిసి తహసీల్దార్ వై.శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షరాలు ఈసం సరిత, టింగ బుచ్చయ్య, వెంకటాపురం మండల అధ్యక్షుడు తుర్స కష్ణబాబు, ప్రధాన కార్యదర్శి కంతి నేత్ర, నందుకుమార్, ఏటూరునాగారం మండల కార్యదర్శి పూనెం నిర్మలలు పాల్గొన్నారు.

జాతీయ మానవహక్కుల మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మంగపేట

జాతీయ మానవ హక్కుల మండల నూతన కమిటీని మండలంలోని శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు పాల్తియ రాజశేఖర్ నాయక్, ఉపాధ్యక్షులు కుంట ఏడుకొండలు తెలిపారు. మండల అధ్యక్షులుగా గాదె శ్రీనివాస చారి, ప్రధానకార్యదర్శిగా కర్రి శ్రీనివాస్, జిల్లా ఈసీ నెంబర్ గా మేడిద సతీష్, గౌరవ సలహాదారునిగా మలికంటి శంకర్ లతో పాటు ఉపాధ్యక్షులుగా గుడిసేవా నాగేశ్వరరావు, తోలెం నర్సింహరావు, కోశాధికారిగా పూజారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ హుస్సేన్, ప్రచార కార్యదర్శి గుండారపు రమేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అదే విధంగా పలు గ్రామాలకు అధ్యక్షులను నియమించినట్లు తెలిపారు. కమలాపురం గ్రామ అధ్యక్షుడుగా వంగరి రాజు, తిమ్మంపేట గ్రామ అధ్యక్షుడుగా చిన్నపెల్లి వెంకన్న, బాలన్నగూడెం గ్రామ అధ్యక్షుడుగా సామ మధు, బుచ్చంపేట గ్రామ అధ్యక్షుడుగా తాళ్లూరు మధుకర్, మల్లూరు గ్రామ అధ్యక్షుడుగా నాలి సూర్యనారాయణ, నర్సింహసాగర్ గ్రామ అధ్యక్షుడుగా హరినాథ్, కొత్త మల్లూరు గ్రామ అధ్యక్షుడుగా మాటూరి ప్రశాంత్ , చుంచుపల్లి గ్రామ అధ్యక్షుడుగా చింత చందర్ రావు, వాడగూడెం గ్రామ అధ్యక్షుడుగా బియ్యం శ్రీనివాస్‌ను నియమించినట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు మొక్కజొన్న, వరి పంట దగ్ధం

15 లక్షల పంట నష్టం, కన్నీరు మున్నీరైన రైతులు



నవతెలంగాణ- ములుగు

ములుగు మండలంలోని భూపాల్ నగర్ లో మంగళవారం మధ్యాహ్నము ప్రమాదవశాత్తు మొక్కజొన్న పంట, వరి పంట, టేకు తోట, డ్రిప్పు పైపులకు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన అలువాల ప్రతాప్ చెందిన 3ఎకరాల మొక్కజొన్న, గొర్రె భద్రయ్య చెందిన ఎకరంన్నర మొక్కజొన్న, గొర్రె సంతోష్ చెందిన ఎకరం 10 గుంటల మొక్కజొన్న పత్తిపాక కుమార్ చెందిన రెండు ఎకరాల టేకు తోట, 20 గుటల వరి పంటకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని పూర్తిగా దగ్ధమైంది. మధ్యాహ్నం కావడం ఎండ విపరీతంగా ఉండడంతో రైతులు ఎవరు పంట చేను దగ్గర లేకపోవడం ప్రమాదం ఎలా జరిగిందో తెలియడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన పంట అగ్నికి ఆహుతి కావడంతో రైతులు పంట చేను వద్ద కన్నీరు మున్నీరు తో రోదించారు. నలుగు రైతులకు చెందిన సుమారు 15 లక్షల పంట నష్టం జరిగి ఉంటుందని తోటి రైతులు వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదవశాత్తు చేతికిచ్చిన పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకున్నారు.

అవగాహనతోనే డెంగ్యూ నివారణ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య



నవతెలంగాణ - ములుగు

జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అవగాహన ర్యాలీని మంగళవారం ములుగు జిల్లా ఆసుపత్రి నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ డెంగ్యూ ఎక్కువగా పగటిపూట ఏడీస్ దోమలు కుట్టడం వల్ల వస్తుందని అన్నారు. తీవ్రమైన జ్వరం, భరించలేని తలనొప్పి, కనుగుడ్లు కదిపితే నొప్పి పెట్టడం, చర్మంపై దద్దుర్లు, జ్వరం 3 నుండి 5 రోజుల దాకా ఉండడం, కండరాలు కీళ్ల నొప్పులు అధికంగా ఉండడం డెంగ్యూ లక్షణాలు అన్నారు. ఈ లక్షణాలుంటే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. డెంగ్యూ వ్యాధి నివారణకై ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలన్నారు. శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని, నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలని, దోమల నివారణకు వేపాకు పొగను, ఉపయోగించాలని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డేగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్, డెమో తిరుపతయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, సంపత్ రావు, డిపి ఏమో సాంబయ్య, హెచ్ఈ సంపత్, భాస్కర్, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య, రాయినిగూడెం, వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలి

కాటాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి రంజిత్

నవతెలంగాణ -తాడ్వాయి

డెంగ్యూ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని, భాగస్వామ్య పద్ధతులు ఉపయోగించడం ద్వారా డెంగ్యూ వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేముల రంజిత్ అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో సర్పంచ్ పుల్లూరి గౌరమ్మతో కలిసి మంగళవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది భారీగా ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. దోమల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. లార్వా వ్యాప్తి చెందకుండా ఉండేందుకు పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా, మురికి గుంటలు ఏర్పడ కుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. ప్రతీ శుక్రవారం డ్రైడే-ఫ్రైడేగా పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ హెచ్ఈఓ బలుగూరి సమ్మయ్య, ఎంఎల్‌హెచ్‌పిలు రవళి, ఆసియా, ఏఎన్ఎంలు గంగా, రాజేశ్వరి, ఎల్లారీశ్వరి, చంద్రకళ, నవలోక, హెల్త్ అసిస్టెంట్ మొగిలిపెల్లి ముత్తయ్య, ఆశాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి అంబటిపల్లి గ్రామంలో మంగళవారం డెంగ్యూ డే సందర్భంగా డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ తీసి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సూపర్వైజర్ మసుక్ అలీ, అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

ఇప్పపలుకు నూనె ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముందుకు రావాలి : ఏటూరునాగారం జీసీసీ డీఎం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ఇప్పపలుకు నూనె ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముందుకు రావాలని ఏటూర్‌నాగారం జిసిసి డిఎం ప్రతాప్ రెడ్డి గిరిజన యువతను కోరారు. మంగళవారం గిరిజన సహకార సంస్థ డిఎం జిసిసి మేనేజర్ హరిలాల్‌తో కలిసి మండలంలోని బీర సాగర్,నాగేపల్లి గ్రామాలను సందర్శించి ఇప్ప పలుకు సేకరించిన పిట్టల పోసక్క, పిట్టల రజిత, గుంటి లక్ష్మి, మల్లారం దుర్గక్క, జైన పోషక, జేక పద్మ, జేక గౌరమ్మ, గుంటి రాజక్క జెక శ్రీదేవి, పిట్టల రాజు, జైన చిన్న లచ్చులు, గుంటి పొడ రాజంలను సన్మానించారు. అనంతరం నాగేపల్లి గ్రామంలో కోయ తెగలతో మాట్లాడారు. ఎంఎస్ ఎం ఈ స్కీమ్ కింద ఇప్ప పలుకు ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ఇప్పపుల ధరను కిలో రూ.30 నుంచి రూ.40కి పెంచా లని జీసీసీకి విక్రయించి ఆదాయం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేల్స్ మెన్ సమ్మయ్యతో పాటు గిరిజన రైతులు, పలువురు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన సీఎం కప్ క్రీడలు



నవతెలంగాణ-గణపురం

రాష్ట్ర ప్రభుత్వం వేసవి కాలంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడలు రెండవ రోజు మంగళవారం ఉత్సాహంగా జరిగాయి. ఎంపీడీవో అరుంధతి. ఇంచార్జ్ ఈవోపీఆర్డి హరిచంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజేందర్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా నైపుణ్యంతో మండల జిల్లా,రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు. గణపురం మండలం నుండి టీములో రాగా కబడ్డీలో మొదటి స్థానం చెల్పూర్ జట్టు గెలుచుకుంది. కోకో లో కర్కపల్లి జట్టు గెలుచుకుంది. నేడు క్రీడలు ముగింపు అనంతరం బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వారు తెలిపారు.



మహదేవపూర్ : సీఎం కప్ క్రీడోత్సవాలను మహదేవపూర్ గ్రామపంచాయతీలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సీఎం కప్ చైర్మన్, ఎంపీపీ రాణిబాయ్ రామారావు, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీడీవో రవీంద్రనాథ్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సీఐ కిరణ్‌కుమార్, ఎస్ఐరాజ్ కుమార్, పీఈటీ రాజకుమార్‌తో కలసి క్రీడలను ప్రారంభించారు. మొదటి రోజు వాలీబాల్, కబడ్డీ, కోకో క్రీడా పోటీలు నిర్వహించారు

బోడాయి గూడెంలో సీఎం కప్ క్రీడా పోటీలు

మండల స్థాయి సీఎం కప్ పోటీలలో భాగంగా మంగళవారం పలిమెల పంచాయతీలోని బోడాయి గూడెం తెలంగాణ క్రీడా ప్రాంగణం నందు కబడ్డీ వాలీబాల్ కోకో పోటీలు నిర్వహించారు. కబడ్డీ విజేతగా ముకునూర్ రన్నర్ గా పంకెన, వాలీబాల్ లో దమ్మూరు విజేతగా, బోడాయిగూడెం రన్నర్ నిలిచాయి కోకోలో సర్వాయిపేట విజేతగా నిలిచాయి. బహుమతి ప్రధానోత్సవం నేడు ఉదయం 10 గంటలకు ఎంపీపీ బుచ్చక్క ఎంపీడీవో ప్రకాష్ రెడ్డిసర్పంచులు ఎంపీటీసీల ఆధ్వర్యంలో ఉంటుందని అధికారులు తెలిపారు



గోవిందరావుపేట : సీఎం కప్-2023లో భాగంగా రెండవ రోజు మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో నిర్వహించారు. మండలస్థాయి వాలీబాల్ పోటీలు పూర్తి అయినట్లు ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ తెలిపారు. వాలీబాల్ విభాగంలో చల్వాయి ప్రథమ స్థానంలోనూ రాఘవపట్నం, ద్వితీయ స్థానంలో ముత్తాపూర్ తృతీయ స్థానంలోనూ రాణించినట్లు తెలిపారు. సీఎం కప్ క్రీడల చైర్మన్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి పోటీలను ప్రారంభించారు. పోటీల ముగింపు సందర్భంగా బహుమతి ప్రధానోత్సవానికి పలువురు స్ఫూర్తి దాతలు ముందుకు వచ్చినట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఓ నాగ పద్మజ, తాసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంఈఓ గొంది దివాకర్ ఎంపిఓ సాజిదా బేగం, ఎంపిటిసిలు, సర్పంచులు, పిఈటిలు సురేందర్ ఆదినారాయణ, దీప్తి, కృష్ణ పాల్గొన్నారు.

ఉచిత వేసవి సృజనోత్సవ శిక్షణా శిబిరం

నవతెలంగాణ-హనుమకొండ

జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనవిజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 18 నుండి 22 వరకు విద్యార్థులకు ఉచిత వేసవి 'సృజనోత్సవ శిక్షణా శిబిరం' హంటర్ రోడ్డులోని వన విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక ప్రధానకార్యదర్శి పరికిపండ్ల వేణు తెలిపారు. ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో గణితము, భౌతిక రసాయనిక శాస్త్రము, జీవశాస్త్రము, డ్రాయింగ్, ఒరిగామి, ఆంగ్లభాష నైపుణ్యాలు అంశాలపై రిసోర్స్ పర్సన్స్ ద్వారా శిక్షణ, మీట్ ద సైంటిస్ట్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఐటీ ప్రొఫెసర్లతో విద్యార్థుల ముఖాముఖిఉంటుందన్నారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి పంపే తల్లిదండ్రులు 9490133650, 9989732423 నెంబర్లలో తమ పిల్లల పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ శిక్షణా తరగతులు హనుమకొండ జిల్లా అటవీశాఖ అధికారులచే ప్రారంభించబడి 22న 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' రోజు కార్యక్రమాలతో ముగుస్తుందని తెలిపారు.

నకిలీ విత్తన విక్రయాలపై సమాచారం ఇవ్వండి : సీపీ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రజలకు పిలుపునిచ్చారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారిన పడకుండా ముందస్తు చర్యలకై వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్తులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారమందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనర్ ఫోన్ నంబర్ 8712685100, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఫోన్ నంబర్ 8712685148, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి ఫోన్ నంబర్ 8712685101కు సమాచారం అందించాలన్నారు.

మహిళలకు నాణ్యమైన సేవలు అందించాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి



మహిళలకు నాణ్యమైన సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆరోగ్య మహిళా, కంటివెలుగు,ఆరోగ్య ఉపకేంద్ర భవనాల నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఐదు ఆరోగ్యమహిళా క్లినిక్‌ల వైద్యాధికారులు,ప్రోగ్రామ్ ఆఫీసర్లతో హాజరవుతున్న మహిళల గురించి ,వారికి నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు పైఆసుపత్రులకు రెఫర్ చేసిన మహిళల ఫాలో వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా మహిళలకు 8అంశాలపై నాణ్యమైన సేవలందించాలని అనుమానితులకు తప్పనిసరిగా మమోగ్రాం,వీఐఏ పరీక్షలను నిర్వహించాలని వీలైతే అదే రోజు లేదా మరుసటిరోజు తప్పనిసరిగా హనుమకొండలోని ప్రసూతిదావఖానకు పంపించి పరీక్షలు నిర్వహించేలా చూడాలన్నారు. కంటివెలుగు పరీక్షల పనితీరును సమీక్షించి తక్కువ సంఖ్యలో స్క్రీనింగ్ జరిగినచోట అదనపు బందాలను పం పించి పరీక్షల నిర్వహించాలన్నారు. జిల్లాకు మంజూరై 74ఆరోగ్య ఉపకేంద్ర భవ నాల నిర్మాణ పురోగతిని సమీక్షిస్తూ స్థలసేకరణ పూర్తికాని 18 ఆరోగ్య ఉపకేంద్రాల్లో స్థానిక తహశీల్దార్, వైద్యాధికారి,టిఎస్ఎంఐడిసి ఇంజనీర్లతో కలిసి వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చే యాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలోఅడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్‌టి మదన్‌మోహన్‌రావు, డిప్యూటీ డీఎంఎంహెచ్ఓ డాక్టర్ యాకూబ్ పాషా, ప్రో గ్రాం అధికారులు డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ గీతాలక్ష్మి, టి ఎస్ ఎం ఐ డి సి సూపరిం టెండెంట్ ఇంజనీర్ దేవేందర్‌కుమార్, డిఈ రాజశేఖర్, మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, డిపిఓ ఎన్‌హెచ్ఎం శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కాశిబుగ్గలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో గత నెల రోజుల నుండి చలివేంద్రం ద్వారా చల్లని మినరల్ వాటర్ అందించడంతోపాటు దాతల సహకారంతో మరోనెలరోజులు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా దాతలు ప్రతాపగిరి కిరణ్-మౌనిక దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యద ర్శి మండల సురేష్ ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, దాసి శివకృష్ణ, ఆదికిరణ్ కోశాధికారులు దుస్స కృష్ణ, మండల చందు సలహాదారులు వంగరి రవి, బండారి రాజు, సభ్యులు రవీందర్, సతీష్, రాజేష్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోను అప్పగింత

నవతెలంగాణ-శాయంపేట



వివాహ శుభకార్యంలో పాల్గొన్న యువకుడి మొబైల్ ఫోను పోగొట్టుకోవడంతో పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఐటీకోర్ సహాయంతో పోగొట్టుకున్న సెల్‌ఫోను ఆచూకి తెలుసుకుని బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకా రం ఆత్మకూరు మండలం కామారం గ్రామానికి చెందిన జారి భరత్ కుమార్ ఈ ఏడాది మార్చి 17న కాట్రపల్లి గ్రామంలో జరుగుతున్న బంధువుల వివాహ శుభకార్యానికి హాజరయ్యాడు. ఆసందర్భంలో తనమొబైల్ ఫోన్‌పోగొట్టుకు న్నాడు. ఇదే విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మొబైల్ ఫోన్‌పోయిందని ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ అప్లికేషన్ గురించి వివరించి, అందులో మొబైల్ వివరాలు అప్లై చేయడంతో ఐటి కోర్ సహాయంతో మొబైల్‌ని ట్రేస్ చేసి పట్టుకున్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు బాధితుడికి సెల్‌ఫోను అప్పగించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు భరత్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనుల పురోగతికి సహకరించండి

నవతెలంగాణ-హసన్‌పర్తి

డివిజన్ అభివద్ధి పనుల పురోభివద్ధికి సహకరించాలని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. కార్పొరేషన్ సర్వసభ్యసమావేశంలో కార్పొరేటర్ డివిజన్‌లోని పలు పెండింగ్ పనులపై ఏకరువు పెట్టారు. గత బడ్జెట్‌లో హసన్‌పర్తి ఉమ్మడి స్మశాన వాటిక నిర్మాణం కోసం నిధులు కేటాయించారని, మార్చి 4న కమీషనర్ ప్రావీణ్య, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు స్థల పరిశీలన చేసినా ఇప్పటి వరకుపనుల పురోగతి లేకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కమీషనర్, మేయర్ ప్రత్యేక చొరవచూపి స్మశాన వాటిక నిర్మాణ పనులు వేగవంతం చేసి సహకరించాలన్నారు. అలాగే ఆర్టీసీ కాలనీలో రెండు పార్కులకు వాల్‌ఫెన్సింగ్ చేయాలని ఆక్రమణకు గురవుతున్న పార్క్ స్థలాలను స్వాధీనం చేసుకొని ఫినిషింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్సీ సారయ్య హామీ ఇచ్చిన రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల పురోగతి నిలిచిపోయిందని అన్నారు. గతంలో కంకర పోసి నిలిచిపోయిన సీసీ రోడ్ల పనులను పునరుద్దరించాలని అన్నారు. డివిజన్ లోని పలు కాలనీల్లో మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కొంత ఇబ్బందిగా ఉందని వేసవిని దష్టికి పెట్టుకొని సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. పలు ప్రాంతాల్లో బోర్లు ఉండి మోటార్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు.

హసన్ పర్తి ప్రాంతంలో ఆరు ప్రాంతాల్లో హైమాస్ లైట్లు లేక కాలనీలు అంధకారంలో ఉంటున్నారని తక్షణమే హైమస్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛ ఆటోలకు డ్రైవర్‌తోపాటు మరోవర్కర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. విజయ గార్డెన్ నుండి బోత్తలకుంట వరకు ఉన్న డ్రైనేజీపూడికతీత పనులు తక్షణమే చేయించేందుకు జేసీబీని పంపించాలని కమీషనర్, మేయర్‌లను కోరారు.

వ్యవసాయాన్ని కాపాడుకోవాలి రైతుల కష్టాలు తీర్చాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

దేశంలోని ప్రతిఒక్కరికి తిండిపెట్టెవ్యవసాయ రంగాన్ని రైతులను కాపాడుకొని వారికష్టాలు తీర్చాలని జిల్లా రైతు సంఘం నాయకులు కరబోయిన కుమారస్వామి అన్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు కుమారస్వామి పాల్గొని మాట్లాడారు. దేశంలోని 138 కోట్ల మందికి తిండిగింజలు పెట్టె రైతును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం వల్ల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని దేశంలో మోడీ ప్రభుత్వం రైతుల పక్షాన లేకుండా కార్పోరేట్ సంస్థలకు దోచిపెడుతుందన్నారు. దీని ఫలితంగా రైతులు పంటకు పెట్టిన పెట్టుబడి, గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయలేదని విమర్శించారు దీనిపై రైతులతోటి బ్యాంకు రుణమాఫీ చేసే వరకు రైతులతో కలిసి పోస్టుకార్డు ఉద్యమం చేపట్టాలని కోరారు. తెలంగాణ రైతు కూలీ సంఘం నల్లబెల్లి కమిటీ సభ్యులు కడియాల వీరాచారి మాట్లాడుతూ అకాల వర్షాలతో, తెగుళ్లతో, నకిలీ విత్తనాలతో రైతులు తీవ్ర నష్టం జరుగుతుందని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల రుణమాఫీ తక్షణమే చేసి రాబోయే వ్యవసాయ సీజన్కు సరిపడా ఎరువులను, విత్తనాలను సబ్సిడీ కింద అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడియాల మనోహర్, పల్లె రవి, బొడిగె సమ్మయ్య, ఖల్నాయక్, కట్ల రాములు, ఇట్టే సారయ్య, నరసయ్య, ఇనుగుర్తి సారయ్య, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మొగిలయ్య దంపతులకు దళితబంధు మంజూరు

ధృవపత్రాలు అందించిన కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బుడగజంగాల కళాకారులు పస్తం మొగిలయ్య, కొమురమ్మ దంపతులు గత రెండు దశాబ్దాలుగా బుర్రకథలు చెప్పుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే కరోనా సమయంలో మొగిలయ్య రెండు కిడ్నీలు ఫెయిల య్యాయని, దీంతో ఆయనకు డయాలసీస్ చేయాల్సిన పరిస్థితివచ్చింది. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి కుటుంబానికి చేయూత నందించాలని నిర్ణయించిన పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే వారికి దళిత బంధు పథకాన్ని మంజూరు చేయించారు. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య తన ఛాంబర్‌లో దళిత బంధు ధృవపత్రాలను మొగిలయ్య దంపతులకు అందచేశారు. అనంతరం కలెక్టర్‌మాట్లాడుతూ మొగిలయ్య అనారోగ్య సమస్యల నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున వారికి ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. దళితబంధుతో తనను ఆదుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలకు మొగిలయ్య కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి సురేష్, ఎల్‌డీఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

యధేచ్ఛగా ప్రభుత్వ భూమి కబ్జా..

- ఏసీపీ ఆఫీస్ పక్కనే ఎసరు..
- 100 డయల్‌కు కాల్ చేసినా..స్పందన కరువు
- సర్వే నెంబర్ 204 బీటీఎస్ స్థలం ఎవరి పాలు?
- సెలవుల్లో తహశీల్దార్..ఇదే అదనుగా ఆక్రమణ



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట పట్టణ నడి బొడ్డున పట్ట పగలు ప్రభుత్వ స్థలాన్ని రియాల్టర్‌లు కబ్జా చేశారు. కొన్నేళ్లుగా గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న పేదలపై ఝులుం ప్రదర్శించారు..నిర్ధాక్షణంగా ఖాళీ చేయాంటూ బెదిరింపులకు గురిచేశారు. జేసీబీ యంత్రంతో ప్రభుత్వ భూమిలోని చెట్లను తొలగించారు. గుడిసెలను ఖాళీ చేయాలని యంత్రంతో తొలగించే ప్రయత్నంచేయగా అక్కడి పేదలు తిరగబడ్డారు. స్వల్ప ఉద్రిక్తతకు దారితీసిన ఈ సంఘటనపై100 డయల్‌కు కాల్‌చేసినా కబ్జాపర్వం ఆగలేదని బాధిత గుడిసె వాసులు వాపోతున్నారు. పట్టణంలోని 204 సర్వే నెంబర్ ప్రభుత్వ (బీటీఎస్)స్థలం పరిరక్షణకై 17ఏళ్లుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితంగా రక్షించబడింది. గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న పేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలు కూడ ఇచ్చింది. మిగతా స్థలం చుట్టూ రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా దిమ్మెలు పాతి ఇప్పటి వరకురక్షించారు. ఇదేస్థలంపై కొందరు రియల్టర్‌లు కన్నేసి కబ్జాకుదిగారు. దాదాపు రూ.4 కోట్లకుపై గా విలువ చేస్తే ఈ 20 గుంటల స్థలాన్ని దొడ్డిదారిన ఓ వ్యక్తి పేరిట రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వ స్థలాన్ని కైవసం చేసుకొనేందుకు పావులు కదిపారు. ఇటీవల తహశీల్దార్ సెలవులపై వెళ్లగా ఇదేఅదనుగా చెట్లను కూల్చేసి పేదలగుడిసెలను తొలగించారు. రియాల్టర్‌లపై పేదలు ఎదురు తిరిగినా ఫలితం లేకుండా పోయింది. పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినా స్పందించలేదని గుడిసెల వాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉన్న ఫలంగా నిరాశ్రయులను చేస్తే తాము ఎక్కడికెళ్లాలని ప్రశ్నిస్తున్నారు.

30 ఏళ్లుగా ప్రభుత్వ స్థలంలో గుడిసెల్లో తలదాచుకుంటున్నాం : జగన్నాధం నర్సయ్య

30 ఏళ్లుగా ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని తలదాచుకుంటున్నాం. 2007లో తమను ఖాళీ చేసేయత్నం చేయగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు చేసి రక్షించుకున్నాం. అధికారులు ప్రభుత్వ భూమి అంటూ హద్దులు కూడాపాతారు. ఇంతకాలం ఇక్కడే ఉంటూ వచ్చాం.

ఉన్నట్టుండి కొందరు వచ్చి చెట్లను నరికి వేసి గుడిసెలను తొలగించి వెళ్లాలని బెదిరింపులకు గురిచేయడం అన్యాయం. అధికారులు వెంటనే ఇట్టి భూమిని రక్షించాలి.

గుడిసెవాసులందరికీ ఇళ్ల పట్టాలివ్వాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య



నవతెలంగాణ-వరంగల్

గుడిసె వాసులందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య అన్నారు. ఏసీరెడ్డి నగర్ రఘునాథ్ భవన్ లో దుర్గయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఖిలావరంగల్ ఏరియా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య హాజరై మాట్లాడారు. ఏరియా పరిధిలో ఉన్న ఏసి రెడ్డి నగర్, మైసయ్యనగర్, రామ సురేందర్ నగర్, జ్యోతిబస్ నగరాలలో పేదలు ఎన్నో ఏళ్ల నుండి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. వాళ్లందరికీ పట్టాలిచ్చి ప్రభుత్వం ఇల్లు కట్టి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఏరియాలో ఎన్నో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతూన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు హెచ్చు మీరు తున్నారు. ఇక్కడి సీపీఎం నాయకులను, కార్యకర్తలను అప్పటి టీఆర్ఎస్ లో చేర్చుకొన్న సందర్భంలో మూడు రోజుల్లో పట్టాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వం వాగ్దానం ఇచ్చిందన్నారు. 8 ఏళ్ల గడిచినా ఇప్పటికి అతిగతి లేదన్నారు. గతంలో సీపీఎం పోరాడితే వచ్చిన జీవోనెంబర్ 58 తామేదో దయ తలచి ఇచ్చినట్లుగా ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్, కేజీ టు పీజీ ఉచిత విద్య హామీలుగానే మిగిలిపోయాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుడిసెవాసులకు మౌలిక వసతులు కల్పించి, పట్టాలు పంపిణీ చేయాలన్నారు. లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్ప దు అన్నారు. ఈ కార్య క్రమంలో వరంగల్ జిల్లా సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, సీపీఎం ఖిలావరంగల్ ఏరియా కమిటీసభ్యులు ఆవుల ఉదయ్ కుమార్, నాగపురి వెంకటేశ్వర్లు, వేణు, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల బీమా చెక్కు పంపిణీ

కార్యకర్తలకు కాపాడుకుంటా : గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు, వారికుటుంబ సభ్యులకు అండగా ఉంటానని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన కుకిడి సత్యనారాయణ, కొప్పుల గ్రామానికి చెందిన వంగాల విజేందర్ రెడ్డి ప్రమాదవశాత్తు చనిపోయారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ నుండి ఒక్కొక్క కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కు మంజూరు కాగా మంగళవారం జీఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో బాధిత కుటుంబసభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలకు రూ.2లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని, ఏదైనా ప్రమాదం జరిగితే ఆయా కుటుంబాలకు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీమండలఅధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి,రమేష్, నాగేశ్వరరావు, రవిపాల్, మార్కం దేయ, శ్రీనివాస్, ప్రపంచరెడ్డి,రాజు,కట్టయ్య, రాజేందర్, చిరంజీవి, శివాజీ, శంకర్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న పాలకవర్గం

సీపీఐ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య



నవతెలంగాణ-శాయంపేట

చేనేత కార్మికుల కూలీరేట్లను గత రెండు నెలల క్రితమే చేనేత జౌళి శాఖ మంత్రి పెంచారని, శాయంపేట చేనేత సొసైటీ పాలకవర్గం మాత్రం కార్మికుల కూలీ రేట్లు పెంచకుండా కార్మికుల శ్రమను దోపిడికి గురి చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య విమర్శించారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీని మంగళవారం ఆయన సందర్శించి కార్మికులతో మాట్లాడారు. చేనేత కార్మికులు ఎంతో శ్రమకోర్చి నాణ్యమైన చేనేత వస్త్రాలను తయారు చేస్తున్నప్పటికీ పనికి తగ్గ కూలి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సొసైటీ ఎన్నికలు ప్రతి ఐదేళ్లకోసారి జరగాల్సి ఉండగా, పదేళ్లగడుస్తున్నా ఎన్నికలు జరపడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. కార్మికుల ప్యానెల్‌లో గెలిచిన పాలకవర్గం కార్మికుల సంక్షేమం పట్టించుకోకుండా కాలం వెళ్లబుచ్చుతున్నారన్నారు. ప్రభుత్వ అండతో కార్పొరేట్ వ్యాపారస్తులు పవర్‌లూమ్స్‌పై నేసిన బట్టలను చేనేతవస్త్రాలు అంటూ చిత్రీకరిస్తూ షాపింగ్‌మాల్స్‌లలో విక్రయిస్తున్నారని అయినప్పటికీ ప్రభుత్వం షాపింగ్ మాల్స్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవ డం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చేనేత కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పూల ఐలుమల్లు, గడ్డం వెంకటేశ్వర్లు, బాసాని నవీన్, పన్నాటి రాంబాబు, రాజ్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

గురుకులాలతో మెరుగైన కేజీ టూ పీజీ విద్యా

మెపా ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు

నవతెలంగాణ-నర్సంపేట



గురుకులాల ఏర్పాటుతో మెరుగైనా కేజీ టూ పీజీ విద్యా విధానం అందుబాట్లోకి వచ్చి పేద విద్యార్థులు ప్రతిభావంతులుగా తీర్చిదిద్ద బడుతున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో మెపా డివిజన్ అధ్యక్షులు గోనెల బిక్షపతి అధ్యక్షతన ప్రతిభావంతులకు పురస్కారాల అందజేత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ కేజీటూపీజీ విద్యా విధానం అందుబాట్లోకి వచ్చిందన్నారు. ఇందుకోసం ప్రతి నియోజకవర్గంలో గురుకులాలను ఏర్పాటు చేశారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో అదనంగా రెండు గురుకులాలను తీసుకొచ్చి ఈ ప్రాంత పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనవసతి, విద్యను అందిస్తున్నామన్నారు. మన ఊరు-మనబడి కార్యక్రమంలో పాఠశాలల్లో మౌళిక వసతులను మెరుగుపర్చామన్నారు. అనేకమంది పేదవిద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటూ తమ ప్రతిభను చాటుతుండడం గర్వకారణమన్నారు. ముదిరాజ్ సామాజిక తరగతికి చెందిన విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలుగు తీసేందుకు మెపా ప్రతినిధులు కృషి చేయడం అభినందనీయమన్నారు.

ముది రాజ్‌ల రిజర్వేషన్‌పై సీఎం కేసీఆర్‌తో ప్రత్యేకంగా దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంటర్, పదవ తరగతిలో ప్రతిభను చాటిన ముదిరాజ్ సామాజిక తరగతికి చెందిన విద్యార్థులను సత్కరించి మెమొంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కేయు పాలక మండలి సభ్యులు డాక్టర్ గుండాల మధన్ కుమార్, మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్, మెపా దాతలు నిమ్మనబోయిన అశోక్, పెండ్యాల యాదగిరి, తూటి శ్రీనివాస్, ఎస్ఐ బొజ్జ రవీందర్, గండ్ర శేఖర్, పెండెం మధుసుధన్, నీరటి రాజు, ఖైరబోయిన అయిలేష్, భూసానిస్వామి, పెండ్యాల కృష్ణ, పెండ్యాల ప్రభాకర్, కీసరి సాంబరాజు, పోసాని రవిచంద్ర, దుండు చిరంజీవి తదితురులు పాల్గొన్నారు.

శబ్దకాలుష్యానికి పాల్పడితే చర్యలు

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-వరంగల్

అర్ధరాత్రి సమయాల్లో ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా డీజే సెట్లు, బ్యాండ్‌ను ఉపయోగిస్తూ శబ్దకాలుష్యానికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ హెచ్చరించారు. ఇటీవల కాలంలో అర్ధరాత్రి సమయాల్లో పెళ్లిఊరేగింపులో ఏర్పాటు చేస్తున్న డీజే సెట్ తో పాటు బ్యాండ్ వాయిద్యాల వినియోగం అధికంకావడంతో పాటు అధిక శబ్దాల కారణంగా ప్రజలతోపాటు వ్యాధిగ్రస్తుల ఇబ్బందులకు గురవుతుండడంతో అర్ధరాత్రి వేళల్లో 100 డయల్ ద్వారా ఫిర్యాదుల సంఖ్య అధికం కావడంతో ఈ సమస్యపై వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక చర్యలకై పోలీస్ కమిషనర్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్, హమమకొండ జిల్లాలోని డీజే, బ్యాండ్ వాయిద్యకారులు, ఆర్కెస్ట్రా బందాలతో పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమై ముందుగా డి.జె, బ్యాండ్ వాయిద్యకారులు, ఆర్కెస్టాలు యజమానులతో చర్చించారు.

అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అర్ధక్రాతి సమయమాల్లో డీజే వినియోగించడం ద్వారా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లుగా ఫిర్యాదులు వస్తుండడంతో ఇకపై డీజే ఇతర వాయిద్య బందాలు వారు సైతం తప్పనిసరిగా సమయపాలన పాటించాల్సి వుంటుందని సుప్రీంకోర్టు మార్గదర్శక సూత్రాలను అనుసరించి రాత్రి 10గంటల తరువాత ఎలాంటి సౌండ్ బాక్సు వినియోగించడం, వాయిద్యాలను ఉపయోగించరాదని వీటిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల స్థితిగతులను దృష్టిలో వుంచుకోని రాత్రి 12 గంటలలోపు శుభకార్యాలకు, ఉరేగింపులకు డీజే, బ్యాండ్ వాయిద్యకారులు, ఆర్కెస్ట్రాలు వినియోగించుకోనేందుకు వెసులుబాటు కల్పించడం జరుగుతోందన్నారు.

ఒక్కనిమిషం ఆలస్యమైనా సీజ్

ఇచ్చిన గడువు రాత్రి 12 గంటల అనంతరం ఒక్కనిమిషం ఆలస్యమైనా డీజే సామాను, ఇందు కోసం వినియోగిస్తున్న వాహనం సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో పాటు, డీజేయాజమాని, డీజే వినియోగించుకుంటున్న వ్యక్తులపై పోలీస్‌కేసులు నమోదుచేయడం జరుగుతుందన్నారు. ఇదే రీతిలో ఇతర వాయిద్య బృందాలకు కూడా వర్తిస్తుందని, అలాగే డిజే వినియోగంకోసం చేసే పైరవీలకు తావులేదని. ముఖ్యంగా శుభకార్యాలకు డిజి, బ్యాండ్ వాయిద్యాలు వినియోగించుకోనే వ్యక్తులకు ముందస్తుగానే పోలీసుల నిబంధనలను తెలియపర్చాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అలాగే ఎవరైన శబ్దకాలుష్యానికి గురిచేస్తూ డీజే వినియోగిస్తున్నట్లయితే తక్షణమే 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు అబ్దుల్ బారి, కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఎస్‌పీ తిరుమల్, ఇన్‌స్పెక్టర్లు సతీష్ బాబు, రాంబాబుతోపాటు సెంట్రల్, ఈస్ట్ జోన్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మహిళలు మూఢ విశ్వాసాలని విడనాడాలి

ఎన్ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య

నవతెలంగాణ-హన్మకొండ



మహిళలు మూఢ విశ్వా సాలు నమ్మకాలు విడనాడాల ని ఎనఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య అన్నారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైఖ్య హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రాజకీయ విజ్ఞాన శిక్షణ తరగతులు సమతా సొసైటీ న్యూ శాయంపేటలో మంగళవారం ప్రారంభమయ్యాయి. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ జెండా ఆవిష్కరించి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ తరగతులకు ప్రిన్సిపాల్‌గా హనుమకొండ జిల్లా కన్వీనర్ మాస్ సావిత్రి వ్యవహరించారు. ఈ తరగతిలో ప్రధానావక్తగా విచ్చేసిన డాక్టర్ రామచంద్రయ్య మాట్లాడుతూ ఆడవాళ్ళకి సమానత్వమైన న్యాయం కల్పించాలని మనంసమాజం పవిత్రవ్యం బాగుపడాలంటే మహిళలై ముఖ్యమని సమాజంలో హెచ్చుతగ్గులు ఉండకూడదని ప్రపంచంలో ఏ వ్యవస్థ బాగుపడాలన్న మహిళలతోనే సాధ్యమని అన్నారు. ఒక పక్షి ఒక రెక్కతో ఎగరలేదని రెండు రెక్కలతో మాత్రమే ఎగర కలుగుతుందని, మహిళల సామర్థ్యం పురుషుల కంటే ఎక్కువగా ఉంటుందని సమస్యల పరిష్కారంలో స్త్రీలు మాత్రమే ఎక్కువగా పరిష్కరిస్తారని, ఆర్థిక రంగాలలో ముందుండాలని ప్రపంచంలో మానవజాతి ఉండాలంటే ఆడవారికి మాత్రమే సాధ్యమని ఆయన అన్నారు. కుటుంబమంతా ఒక తల్లి పైన ఆధారపడి ఉంటుందని కాబట్టి మూఢవిశ్వాసాలను విడనాడి సమ సమాజ మార్పు కోసం పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కుంభం సుకన్య రాష్ట్ర సహాయ కార్యదర్శులు వంగాల రాగసుధ అంగడి పుష్ప కనకం సంధ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పుష్ప విమల జ్యోతి, రమ మహిళ సంఘంసభ్యులు గడ్డం సుధారాణి, కళ్యాణి, పార్వతి ,అశ్విని ,హిందూ ,రాధిక మనిమల తదితరులు పాల్గొన్నారు.

మండలానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి

ఏబీఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించి ప్రజల ప్రాణాలను కాపాడాలని అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాయంపేట మండలానికి అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ప్రమాదాలు బారిన పడినప్పుడు పరకాల, ఆత్మకూరు మండలాల నుండి అంబులెన్స్ రావడంఆలస్యం అవుతుండడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గండ్ర దంపతులు మినీ అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీ ఆచరణకు నోచుకోలేదని అన్నారు.

గతంలో మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం బస్సు సౌకర్యం లేక ప్రజలు ప్రైవేటు ఆటోలలో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నట్లు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి స్పందించి మండలానికి అంబులెన్స్, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి ప్రజలకష్టాలు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య మండల అధ్యక్షులు ప్రతాప్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొంగర విజయ్, బిఎస్ఎస్ నాయకులు మగ్గం సుమన్, నాయకులు బొల్లెపల్లి ప్రసాద్, మారపల్లి సతీష్, రాజు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కాజీపేట



సైబర్ నేరాల బారిన పడి మోసపోకుండా, మహిళల అక్రమ రవాణా పట్ల జాగ్రత్త లు పాటించాలని మడికొండ సిఐ వేణు అన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియాలో కమ్యూనిటీ ప్రోగ్రాంలో భాగంగా మహిళలకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. సిఐ వేణు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాల బారినపడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలన్నారు. మైనర్ బాల బాలికలను పనుల్లోకి తీసుకోవద్దన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు డయల్ చేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దివ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఏపీజీవీబీ బీఎం ఉపేందర్



నవతెలంగాణ-చిన్నగూడూరు

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ ఉపేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 18 నుండి 50 సంవత్సరాల వయసు వరకు ఇన్సూరెన్స్ రూ.450 రూపాయలు చెల్లించి. రెండు లక్షలక్లెయిమ్ పొందవచ్చు అని అన్నారు. ఇన్సూరెన్స్ చేసి ఖాతాదారుల కుటుంబాలకు భరోసా నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లయ్య, వైస్ ఎంపీపీ వీరయ్య, మేనేజర్ బాలాజీ, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్, బ్యాంక్ మిత్ర శ్రీనివాస్, గ్రామస్తులు వెంకన్న నవీన్, బ్రహ్మం, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి : రవీందర్





నవతెలంగాణ-పాలకుర్తి

మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ గంట రవీందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు ఈనెల ఆఖరి వరకు కొనసాగుతాయని గంట రవీందర్ చెప్పారు. స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు విద్యార్థినీ, విద్యార్థుల పై చదువులకు ఎంత ఉపయోగపడతాయని రవీందర్ అన్నారు.

సీఎం కప్ క్రీడలకు ఏర్పాట్లు : కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సి హెచ్. శివలింగయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో డిసిపి సీతారాంతో కలిసి ఆయన ఛాంపియన్ షిప్ ట్రోఫీ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15 నుండి 24 వరకు జిల్లాలో సీఎం ఛాంపియన్ షిప్ ట్రోపీ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు, అందులో భాగంగానే ప్రస్తుతం మండలాల్లో రేపటి వరకు మండల స్థాయి పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకాలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. జిల్లా స్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో ఈ నెల 28 నుండి 31 వరకు నిర్వహించే క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ నెల22 నుండి 24 వరకు మూడు రోజుల పాటు ధర్మకంచలోని మినీ స్టేడియంలో సీఎం ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. క్రీడాకాలరు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి గోపాల్‌రావు, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఇంచార్జి ఆర్డీఒ మన్సూరి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'డబుల్' పంపిణీ పై ఆందోళనలో లబ్ధిదారులు

ప్రైమరీ జాబితాపై పది రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని గూడూరు గ్రామంలో గత ఏడు సంవత్సరాల క్రితం 70 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం పూరైంది. ఇళ్ల నిర్మాణం పూరైన నాటి నుండి అధికారులు గతంలో నాలుగైదు సార్లు లబ్ధిదారులను అడ్రస్ ప్రూఫ్‌తో దరఖాస్తులు చేయమన్నారని ప్రజలు అంటున్నారు. ఇండ్ల పంపిణీ విషయమై అనేక సార్లు లబ్దిదారులు ఆందోళనలు చేసినప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ జరగలేదు.అధికారులు నిర్మాణమైన ఇండ్లు పంపిణీ చేయకపోవడంతో గత నెల 17న లబ్ధిదారులు ఇళ్ల తాళాలు పగలగొట్టి ఇళ్లలోచేరారు. 18నఅధికారులు, పోలీసులు వచ్చి ప్రజలకు త్వరలోనే ఇళ్లపంపిణీ చేస్తామని చెప్పి మళ్లీ ఇళ్లకు తాళాలు వేశారు. ఈనెల 6న గ్రామ సభలో ప్రాథమిక జాబితా తయారు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ విషయమై తహసిల్దార్‌ని వివరణ కోరగా గ్రామసభలో ప్రాథమిక జాబితా తయారు చేసినాము, అట్టి జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తమ అభిప్రాయాలు తెలుపుటకు పది రోజుల గడువు ఇచ్చినామని అన్నారు. ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తుల మేరకు పరిశీలించి తుది జాబితా తయారుచేసి ఇళ్ల పంపిణీ చేస్తామన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం



నవతెలంగాణ-లింగాలఘనపురం

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొల్లూరి (శివకుమార్) నర్సింహులు ధీమా వ్యక్తంచేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎస్సీసెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింగ రమేష్ ఆధ్వర్యంలో ఎస్సీసెల్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులుగా రాగల్ల ఆనంద్, ఉపాధ్యక్షులుగా గట్టగల్ల యాదగిరి, కార్యదరిగా తూడి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుంటి రాములు, కోశాధికారి ప్యాట నాగయ్య, కార్యవర్గసభ్యులు ప్యాట పక్కిరయ్య, మల్యాల జహంగీర్, ప్యాట యాదగిరి, లక్కపల్లి రాంచంద్రం, నక్క లక్ష్మయ్య, గండి స్వామిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. రానున్న ఎన్నికల్లో సాధారణ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసేందుకు కర్ణాటక ఫలితాలు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్,మండల అధికార ప్రతినిధి భీమా రాజు, మాజీ సర్పంచ్ సాయి మల్లయ్య,లింగాలఘణపురం సీనియర్ నాయకులు నీలం మోహన్, ఉప్పలయ్య సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటీసి బిక్షపతి,యూత్ మండల అధ్యక్షులు సంపత్, గ్రామ శాఖమాజీ అధ్యక్షులు రాజి రెడ్డి, రవి, కుంటి. బీమయ్య, ప్యాట రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



మండల కేంద్రానికి చెందిన పులకరం సోమక్క అకాల మరణానికి చింతిస్తూ వారి యొక్క కుటుంబాన్ని మంగళవారం కల్లు గీత కార్మిక సంఘం సభ్యులు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని కల్లుగీత కార్మిక యువజన సంఘం సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో గౌడకుల పెద్దమనుషులు బెజ్జం చంద్రయ్య, ఎడ్ల రాజు,బోయిని రమేష్, ఎడ్ల వసంత్, పులకరం యాకయ్య (టెంట్), ఎడ్ల శ్రీను, ఎడ్ల యాకూబ్,రాగుల వెంకటేశం, బోయిని లక్ష్మణ్, బోయిని సంపత్,రాగుల యాదగిరి,బెజ్జం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి...



యువత క్రీడల్లో తమ నైపుణ్యం ప్రతిభను ప్రదర్శించి రాణించాలని ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు సీఎం కప్- 2023 స్పోర్ట్స్ చైర్మన్ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా పోటీలలో భాగంగా రెండవ రోజు జరుగుతున్నటువంటి కబడ్డీ పోటీలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ చిట్ల ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాదం విజయ మనోహర్, ఎస్ఐ బోగం ప్రవీణ్, ఎంపీడీవో మల్లిఖార్జున్, పీఈటీ కిష్టయ్య, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.


కామ్రేడ్ ఎల్లయ్య మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన సీపీఐఎం పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపర్తి ఎల్లయ్య (92) మృతి పార్టీకి తీరని లోటు అని సీపీఐఎం మండల నాయకులు సోమసత్యం అన్నారు. ఎల్లయ్య సోమవారం మృతి చెందగా వారి మృతదేహానికి ఎర్రజెండ కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమసత్యం మాట్లాడుతూ బొమ్మెర గ్రామానికి గొట్టిపర్తి ఎల్లయ్య మూడుసార్లు శాఖ కార్యదర్శిగా పనిచేసి పార్టీ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లారన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేవారని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ, ఏసిరెడ్డి నరసింహారెడ్డితో కలిసి ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారని, నిరంతరం ప్రజా ఉద్యమాల కొరకు, పార్టీ నిర్మాణంలోనూ శక్తి వంచన లేకుండ పని చేసేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సోమ అశోక్ బాబు, ఒగ్గుల కొమురయ్య, మంద వెంకన్న, ఆలకుంట్ల సాయిలు, బొల్లం మల్లేష్, కొత్తూరు ఉపేంద్ర చారి, మాడరాజు నారాయణ పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రంలో సత్కార్ హోటల్, 11 టు 11 రెస్టారెంట్ నిర్వాహకుడు బొల్లం నాగేశ్వరరావు (47) రైలు కింద పడి మృతి చెందిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున నెలకొంది. పట్టణానికి చెందిన బెల్లం నాగేశ్వరరావు మానుకోట వాస్తవ్యుడు రెండు హోటల్స్ నిర్వహిస్తున్నాడు. మానుకోటలో తెల్లవారుజామున చార్మినార్ ఎక్స్ప్రెస్ ఎక్కి కాజీపేట వెళ్తున్నాడు. గత మూడు రోజులుగా సరిగా నిద్ర పోకపోవడంతో కళ్ళు తిరుగుతున్నట్టుగా భార్య విజయకు చెప్పాడు. రైలు బాగా రష్‌గా ఉండడంతో డోర్ దగ్గర నిలబడ్డాడు. ఉదయం 5 గంటలకు రైలు కేసముద్రం దాటి వెళుతుండగా భార్యతో ఫోన్ మాట్లాడుతూ కళ్ళు తిరిగి కింద పడిపోయాడు. రైలు నుంచి కిందపడి తీవ్ర గాయాలై మృతి చెందాడు. ఉదయం 10 గంటలకు ప్రాంతంలో రైల్వే కీమెన్ పట్టాల వెంట వెళ్తూ నాగేశ్వరావు మృతదేహాన్ని గుర్తించారు. రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా అతని జేబులో ఉన్న గుర్తింపు కార్డు ఆధారంగా మానుకోటకు చెందిన నాగేశ్వరరావుగా గుర్తించారు. మృత దేహాన్ని మానుకోట హాస్పిటల్‌లో పంచనాన నిర్వహించి బంధువులకు అప్పగించారు.నాగేశ్వరావుకు భార్య విజయ, కూతురు, కుమారుడు ఉన్నారు.

నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం మోపాలి

సకాలంలో రైతులకు అందేలా చర్యలు - విత్తన భాండాగారంగా తెలంగాణ - మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని, దేశానికే తెలంగాణ విత్తన బాండాగారంగా ఆవిర్భవిస్తోందని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హైదాబాద్‌లోని సచివాలం నుండి మంగళవారం డిజిసి అంజనీకుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందర్ణ రావు, పోలీస్ అధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై వ్యవసాయ శాఖ అధికారులు, టాస్క్‌ఫోర్స్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, డిసిపి సీతారాం, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వినోద్‌కుమార్‌తో కలిసిపాల్గొన్నారు.ఈ వీడియో సమావేశంలో మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ వ్యవసాయ శాఖపై శ్రద్ధ వహించి రైతులకు, కోట్లాది మంది ప్రజలకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాల కారణంగా ఉత్పత్తులు పెరిగాయని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు, ప్రణాళికలు రూపొందించుకొని,నాణ్యమైన ఎరువులు,విత్తనాలు సమయానికి అందించినప్పుడు అధిక దిగుబడులు సాధ్యమవుతాయన్నారు.వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు, ఎరువులను నిలువ ఉంచుకోవాలని, ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ప్రస్తుతకాలంలో నకిలీ విత్తనాలు మార్కెట్‌లో కనిపించడం లేదన్నారు. దేశానికి అవసరమైన 60శాతం విత్తనాలు తెలంగాణ నుండే వస్తున్నాయని, నకిలీలను అరికట్టేందుకు సరి హద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు : కలెక్టర్

జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాలు అరిట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శివలింగయ్య వీడియో సమావేశంలో మంత్రికి వివరించారు. అనుసరించల్సిన వ్యూహాలపై చర్చించారు. పత్తి నకిలీ విత్తనాలను బట్ట సంచుల్లో తీసుకొని వస్తున్నారని, హెచ్.టి.కాటన్ పట్ల చట్టబద్ధమైన ఆమోదం లేదని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, తనిఖీ సమయంలో టెస్ట్ కిట్స్ వెంట ఉంచుకోవాలని, రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించేలా చూడాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మూడు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఈ బృందాలు క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూ అనుమానిత ప్రాంతాల్లో వెంటనే శాంపిల్స్ చెక్ చేయాలని ఆదేశించారు. విత్తన డీలర్ల దూకాణాల్లో తప్పని సరిగా లైసెన్స్ ప్రదర్శించాలని, పూర్తి వివరాలతో కొనుగోలుదారులకు బిల్లులను ఇవ్వాలని, స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని, డీ ఫారం సమర్పణ, లైసెన్స్‌ను ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించారు. ఆకస్మికంగా తనికీలు చేయాలని అధికారులను కోరారు.జిల్లావ్యవసాయ విస్తరణాధికారులు, వ్యవసాయ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు క్షేత్ర స్థాయిలో రైతుల నుండి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ నకిలీ విత్తనాల విక్రయాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిపి దేవేందర్‌రెడ్డి, డివిజనల్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

వేసవి తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

వేసవి తరగతులు నిర్వహిస్తున్న మానుకోట పట్టణంలో వున్న ఏకశిలా విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏకశిలా పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వేసవి కాలంలో ప్రత్యేక తరగతుల పేరుతోటి 10వ తరగతి విద్యార్థులకు క్లాసులు నిర్వహించడం విద్యార్థులకు మానసికంగా ఇబ్బంది గురి చేస్తున్నారని అన్నారు. స్కూల్ ర్యాంకుల కోసం ఉదయం 8.30 నుండి సాయంత్రం 4గంటల వరకు యథావిధిగా ప్రతిరోజు క్లాసులు నిర్వహించడం జరుగుతుందని, దీనిపై ఉన్నత అధికారులు చొరవ తీసుకుని గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం వేసవి తరగతులు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు నిర్వహించొద్దనిచెప్పిన కూడా, ప్రైవేట్ యాజమాన్యం వారు విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇది ఏంటని ఏకశిలా యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే ఏం చేసుకుంటారో చేసుకోండి అని సమాధానం ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. దీని వెనుక ఎవరి హస్తం వుందో..? డీఈవో ఎం చేస్తున్నారో..? అర్థం కాని పరిస్థితి వుందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఎండలు 46, 46 డిగ్రీలకు చేరుకుందని అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఎలా క్లాస్‌లు వింటారని ప్రశ్నించారు.

అదే కాకుండా అధిక ఫీజులు వసూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. తక్షణమే నతాధికారులు స్పందించి ఏకశిలా పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కడారి ప్రవీణ్ ,పట్టణ నాయకులు వినోద్, మురళి, చంటి, సిద్దు, విష్ణు, నితిన్, ప్రేమ్, సాగర్, దీప్సింగ్ పాల్గొన్నారు.

అన్యక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను పేదలకు పంచుతాం

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజు



నవతెలంగాణ-జఫర్‌గడ్

అన్యక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం కాపాడనిచో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి పేదలకు పంచుతామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశం గుండెబోయిన రాజు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా రాజు హాజరై మాట్లాడుతూ మండలంలోని అన్యక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని తెలియజేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి హద్దులు ఏర్పాటు చేసి, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రభుత్వ భూములను గుర్తించడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేని పక్షంలో నెల రోజుల వరకు వేచి చూసి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి పేదలకు పంచి పెడతామని హెచ్చరించారు. మేజర్ గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావాలని కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అధికార పార్టీలో సర్పంచ్ చేరిన తర్వాత అవినీతిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అవినీతికి పాల్పడిన సర్పంచిపై చర్యలు తీసుకొని, నిధులు రికవరీ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం కాపాడని పక్షంలో పేదలకు పంచి పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, సీపీఎం మండల కమిటీ సభ్యులుకాట సుధాకర్, గుండెబోయిన రాజు, ఎండి షబానా, నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి : మహేష్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాబాద్ మండలం వేమనూరు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్ ఉపాధి హామీ పనుల అధ్యయన పర్యటనలో భాగంగా మండలంలోని వేమునూర్ గ్రామంలో పర్యటించి కూలీల పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.రెండు వారాల నుంచి రెండు నెలల వరకు పెండింగ్ వేతనాలు ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వం అధికారులు పంచాయితీ కార్యదర్శులు వేతనాలు విడుదల చేయకుండా వేధిస్తున్నారని విమర్శించారు. వేతనాలు రాని పనులకు వెళ్ళొద్దనే విధంగా చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ఉపాధి హామీ పథకాన్ని నేరుగార్చటానికి నిధుల్లో కోత పెడుతూ ఉందని అన్నారు. 90 వేల కోట్ల రూపాయల దేశవ్యాప్తంగా ఉపాధి డిమాండ్ కూలీల నుంచి ఉన్న కేవలం 60 వేల కోట్ల నిధులు బడ్జెట్లో పెట్టి కూలీలకు ఉపాధిలేకుండా చేస్తుందన్నారు. మహబూబాబాద్ మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమ్మె కాలంలో కార్యదర్శులు నిర్వహించిన ఉపాధి పనులలో నేటికీ బిల్లు అందలేదని, పెండింగ్ వేతనాలు విడుదల చేయని, లేని యెడల వేలాది మంది కూలీలతో మండల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రోడ్లకు పెట్టిన చెట్ల డబ్బులు రాలేదని కూలీలు వాపోయారు. చక్కగా పేదల ఉపాధికి తోడ్పడే పథకాన్ని చేసిన పనులకు స్లిప్పులు ఇవ్వకుండా సరైన టైములో డబ్బులు రాకుండా నెలలు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, శృతి, ఉమ, జ్యోతి, రామకోటి, శౌరి, ఇస్లావత్ వెంకన్న, సావిత్రి, బద్రి రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు భోగా శ్రీరాములు





నవతెలంగాణ-తొర్రూరు

భారత దేశంలో పేద ప్రజలపై సాగుతున్న దోపిడీ అనచివేతలకు వ్యతిరేకంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో జీవితాంతం పోరాడిన ఆదర్శ కమ్యూనిస్టు భోగ శ్రీరాములు(మాధవన్న) అని సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.భోగా శ్రీరాములు (మాధవన్న) 20వ వర్ధంతి సందర్భంగా మంగళవారం తొర్రరులోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం ప్రసంగించారు. సూర్యాపేట జిల్లా నూతనకల్లు మండలం ఇప్పార్లపురంలో జన్మించి ఉన్నత విద్యా కోసం ఖమ్మం చేరిన భోగ శ్రీరాములు నక్సల్ బరి పోరాట స్ఫూర్తితో విప్లవోద్యమంలోకి చేరాడన్నారు. తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను వదిలి పేద ప్రజల కోసం అనేక సంవత్సరాలు అజ్ఞాత జీవితాన్ని అనుభవించాడని కొనియాడారు. వరంగల్ పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేసి విప్లవ రాజకీయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకపోవటంలో కృషి చేశాడని, నేటి పాలకవర్గ పార్టీలు ప్రజలను దోచుకోవడమే లక్ష్యంగా తమ పరిపాలన సాగిస్తున్నాయని విమర్శించారు. అటవీ ప్రాంతంలో అమాయక ప్రజలైన ఆదివాసీలు ముఖ్యంగా కోయలు, కొండరెడ్లు, లంబాడ, దళితుల పై సాగుతున్న ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం పెత్తందారుల దోపిడిపై గట్టిగా కొట్లాడిన త్యాగజీవి భోగ శ్రీరాములు అని అన్నారు. పెరుగుతున్న ధరలు నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలు ఒకవైపు పెరుగుతుంటే లక్షల కోట్లు సంపాదిస్తున్న కొద్దిమంది దోపిడీదారులు నేడు దేశ రాజకీయాలను శాసిస్తున్నారన్నారు. మోడీ సర్కార్ దేశాన్ని దోచుకుని గుజరాత్ ధనవంతులకు దోచిపెడుతుందని విమర్శించారు. హిందూ మతం ముసుగులో ప్రజల మధ్య ఛీలికలు తీసుకొచ్చి ఆర్థిక దోపిడీ తీవ్రతరం చేయటం నేటి బిజెపి పరిపాలన ముఖ్య లక్ష్యంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల నిరుద్యోగులు, వ్యవసాయదారులు, కార్మికులు కష్టాలు పడుతున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జీవితాంతం పోరాడిన శ్రీరాములన్న ఆశయాల సాధనకై పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, ఐఎఫ్టియు నాయకులు పాడియా బికు, కుమారు, సోమయ్య, రమేష్, పిడిఎస్‌యూ నాయకులు జావిద్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : ప్రజా ఉద్యమాలు నిర్వహించిన యోధుడు భోగా శ్రీరాములని ఆయన లేని లోటు తీరనిదని అఖిల భారత రైతుకుల సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్ అన్నారు. కామ్రేడ్ శ్రీరాములు 20వ వర్ధంతి సభ ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా అధ్యకులు జోగా రణధీర్ అధ్యక్షతన గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలోని కొమరం భీంనగర్‌లో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ముక్కుసూటిగా మాట్లాడే కఠినత్వం కలిగిన నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడిగా చివరి శ్వాసవరకు నమ్మిన సిద్ధాంతం కోరకు పనిచేసి ఉద్యమ సహచరులకు ప్రజలకు స్ఫూర్తిగా నిలిచాడన్నారు. ఆదర్శమూర్తి కామ్రేడ్ మాధవన్న ఆశయాలను చివరి వరకు కొనసాగించాలని పిలుపు నిచ్చారు. ఈ సభలో బూర్క వెంకటున్న, ఈ శ్రీశైలం, కోట్టం, అచ్చన్న నేతకాని రాజేష్, గజ్జి లింగన్న కాడబోయిన నరసయ్య, వెంకన్న సనప, వీరా స్వామి, రామనాధం సమ్మయ్య. సాంబరాజు, నర్సయ్య, అడ్డూరి వెంకన్న యాకయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బాలింత మృతి - వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆందోళన

నవతెలంగాణ-మరిపెడ

పండంటి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి, బిడ్డ కళ్లు తెరవక ముందే మృత్యుఒడిలోకి చేరిన విషాద ఘటన సోమవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మండల కేంద్రానికి చెందిన వడ్డూరి భాగ్యలక్ష్మి (23) చికిత్స పొందుతూ మృతి చెందింది. భాగ్య లక్ష్మి రెండో కాన్పు పురిటి నొప్పులు రావడంతో ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. ఆమెకు సోమవారం ఉదయం 10 గంటలకు సాధారణ ప్రసవమైంది. పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. మధ్యాహ్నం అస్వస్థతకు గురి కావడడంతో అక్కడి వైద్యుల సూచన మేరకు మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని వరంగల్ ఎంజీఎంకు తరలించేందుకు అంబులెన్స్‌లోకి ఎక్కిస్తున్న క్రమంలో ఆమె మృతి చెందింది. ప్రసవం తర్వాత సకాలంలో వైద్యంఅందించక పోవడంతో తన భార్య మృతి చెందిందని భర్త వెంకటేష్, బంధువులు ఆరోపించారు. మరిపెడ పీహెచ్సీ వైద్యుడు రవి నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందిందన్నారు. మరిపెడ బంగ్లా జాతీయ రహదారిపై మృత దేహంతో 4 గంటల పాటు రాస్తారోకో చేశారు.



ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తే చర్యలు

అదనపు కలెక్టర్ డేవిడ్



నవతెలంగాణ-పెద్దవంగర

ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించి, జాప్యం చేస్తే సహించేది లేదని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ హెచ్చరించారు. మండలంలోని చిట్యాల, కొరిపల్లి, పెద్దవంగర గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆయన ఆర్డీఓ రమేష్‌తో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం ఎప్పటికప్పుడు లోడింగ్ కాకపోవడం, పలు సమస్యలపై ఆరా తీశారు. రైతులతో మాట్లాడి, లారీలను వెంటనే పంపిస్తామని, ధాన్యాన్ని వేగంగా తరలించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం చిన్నవంగరలోని లక్ష్మి వాసవి ఇండస్ట్రీస్‌ను జేసీ తనిఖీ చేసి, అన్ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ధాన్యం తలింపులో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. మిల్లర్లు వెంటవెంటనే ధాన్యాన్ని అన్ లోడింగ్ చేసుకొని, లారీలను పంపించాలని సూచించారు. కాగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం కాంటా వేసిన తర్వాత సుమారు వారం రోజులపాటు బస్తాలను అలాగే ఉంచాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం లోడ్‌తో వెళ్లిన లారీ మిల్లుల వద్ద దిగుమతి కాకపోవడంతో రోజుల తరబడి మిల్లు వద్దనే ఉంటున్నాయి. దీంతో తిరిగి రాని లారీల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సెంటర్ నిర్వాహకులకు, రైతులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈనెల 17 నుండి 23 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలని, గ్రామాల అభివృద్ధికి అధికారులు మరింత నిబంధనతో పని చేయాలని కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఆయన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గ్రామ కార్యదర్శులతో గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు ఈనెల 15 నుండి 23 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నందున గ్రామస్థాయిలో ప్రభుత్వ నిర్వహించే ప్రతి అభివృద్ధి పని చిత్తశుద్ధితో పనిచేయాలని, ఉదయం 7 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కచ్చితంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రభుత్వం కల్పించే ప్రతీ సౌకర్యాలను ప్రజలకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలను ఆన్లైన్లో నమోదు చేసి వివరాలు సమర్పించాలన్నారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలని అందుకు సామాజిక మాధ్యమాలను, గోడ పత్రిక, మైక్‌సెట్ ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధిక రంగాచారి, ఎస్బిఎం కరుణాకర్, మండలాల నుండి ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి జిలకర యాదగిరి



నవతెలంగాణ-తొర్రూరు

ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి జిలుకర యాదగిరి అన్నారు.ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, గౌరవ కోర్టు ఆదేశాలను సంస్థ పాటించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పేస్కేల్ అమలు చేయాలని, ఆర్టీసీ యాజమాన్యం సిసిఎస్ కు ఇవ్వాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.బాండ్ల డబ్బులు చెల్లించాలని, పని భారం తగ్గించాలని కోరారు.ఆర్టీసీ ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై ఈనెల 30న ఇందిరాపార్కు వద్ద చేపట్టే సామూహిక నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి గట్టు ప్రభాకర్ , ప్రతినిధులు ధనుంజయ్, టి వై రెడ్డి, రాజు, సతీష్, శ్రీను, శ్రీహరి, సారయ్య, రమేష్, దయాకర్, సోమ్లా, రవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సాధనకు పోరాటాలే మార్గం

22 న ధర్నా విజయవంతం చేయండి : టీఎస్ యూటీఎఫ్



నవతెలంగాణ-జనగామ

కస్తూర్బా,అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట నిర్వహించు ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.చంద్రశేఖరరావు, ఆకుల శ్రీనివాస్ రావులు పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కేజీబీవీ, యుఆర్ఎస్‌ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ తీర్పు మేరకు సమానపనికి, సమానవేతనం అని ఉన్నప్పటికిని ప్రభుత్వాలు దానిని పెడచెవినపెట్టి వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రజిత, చైతన్య, లక్ష్మీ,హేమలత, సంధ్య,స్వాతి,స్వప్న పాల్గొన్నారు.

క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్

చిల్పూర్ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీ సేందుకు సీఎం కప్-23 క్రీడలకు శ్రీకారం చుట్టారని చిల్పూర్ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు అన్నారు. చిల్పూర్ మండలంలో సోమవారం మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు ఆసక్తి కనబరచి, ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడల విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు. రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో క్రీడలు ఆడే వరకీ కూడా తెలంగాణ ప్రభుత్వం వారికీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలు ఏర్పాటుతో ముఖ్యంగా యువత పెడతారిలో పడకుండా, వ్యసనాలకు బానిస కాకుండా, ప్రతిరోజు క్రీడల సాధనతో యువత సన్మార్గంలో నడిచే అవకాశం ఉందని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి దేశానికి అత్యుత్తమ క్రీడాకారులను అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. క్రీడల్లో యువత ఉత్తమ ప్రతిభను చాటి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్, ఏసీపి డి.రఘుచందర్, తహశీల్దార్ విమల, సీఐ సంతోష్ కుమార్, ఎంపీడీఓ వేణు గోపాల్, ఎస్సై బొల్లం వినయ్ కుమార్, ఎంపీటీసీ రవీందర్, రంగు హరీష్, జీడి ఆనందం, రాజు పాల్గొన్నారు.

బొడ్రాయి తిరుగు పండుగ పూజలు



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరు గ్రామంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీలక్ష్మి భూలక్ష్మి అమ్మవార్ల బొడ్రాయి తిరుగు పండుగ ప్రతిష్టాపన చేసి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం తరపున ఉప సర్పంచ్ సద్దాం హుసేన్, ఎంపీటీసీలు ఇట్టబోయిన సంధ్య, బత్తుల జ్యోతి, గ్రామపెద్దలు గౌరిశెట్టి వెంకటేశ్వర్లు, మాడిశెట్టి సంపత్, పిన్నింటి తిరుపతిరెడ్డి, అయిత రవీందర్, గుండు బిక్షపతి, సుంకరి పాపిరెడ్డి, మాడిశెట్టి సురేష్, సుంకరి పెద్దిరెడ్డి, వరికోలు చంద్రమౌళి, బొల్లికొండ రాజు, కూరపాటి ప్రభాకర్, అమర్‌సింగ్, గంజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

63వ డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ కాజీపేట 63వ డివిజన్‌పరిధిలోని ఆర్యనగర్ కాలనీలో రూ.4.80 లక్షల అంచనాతో డ్రెయిన్లు, కల్వర్టు నిర్మాణ పనులను 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీసయ్యద్‌రజాలి మంగళవారం ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20ఏళ్లుగా ఆర్యనగర్ ప్రజలు సరైన డ్రెయిన్లు లేక ఇబ్బందులకు గురయ్యారు. డ్రైనేజీ రోడ్ల నిర్మాణంతో కాలనీప్రజలకు కష్టాలు తొలగాయని హర్షంవ్యక్తం చేశారు. డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎండి తాజుద్దీన్, ఎండి యూనిస్, ఎండి యాకూబ్, సిహెచ్ రాజు, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి తెలుగుజాతి బిడ్డ టీడీపీతో నడవాలి

పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎండి.రహీం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలుగుజాతి ఆత్మగౌరవం అభివద్ధి అంటేనే తెలుగుదేశం అని, తెలుగుజాతిని నేడు ఏలుతున్న పాలకుల వల్ల ఆత్మగౌరవం అభివద్ధి కోల్పోయి తల్లడిల్లుతున్నదని ఆత్మగౌరవం అభివద్ధి కాంక్షకులైన ప్రతి తెలుగుజాతి బిడ్డ తెలుగుదేశం పార్టీతో నడవాల్సిన అవసరం ఉందని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎండి. రహీం అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెలుగుజాతి ఆత్మగౌరవ సభను ములుగు రోడ్డుక్రాస్‌లో నిర్వహించారు. మొదట హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్ ఎదురు గా ఎన్టీఆర్ విగ్రహానికి పశ్చిమ కోఆర్డినేటర్ ఎండి.రహీమ్ ఆధ్వర్యంలో నివాళులర్పించి అనంతరం ర్యాలీగా సభా వేదికకు చేరుకునీ పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. సభలో ఎన్టీఆర్ విగ్రహానికి కు పూలమాల వేసి నివాళులర్పించి సభకు వచ్చిన ప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారత భారతరత్న ఇవ్వాలని తీర్మానించారు. అనంతరం మినీ మహానాడు ద్వారా నాయకులు బండి పుల్లయ్య, గన్నోజు శ్రీనివాసచారిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యని ర్వాక కార్యదర్శి సంధ్య, పరకాల,వరంగల్‌పశ్చిమ, వర్ధన్నపేట నియోజకవర్గాల కోఆర్డినేటర్లు గన్నోజు శ్రీనివాసచారి, ఎండి.రహీం, చాడా మరియసురేఖ, రాష్ట్ర నాయకులు అజ్మీరా రాజునాయక్, గట్టు ప్రసాద్ బాబు, ఆర్యనపల్లి విద్యాసాగర్ రావు, హనుమకొండ సాంబయ్య, పిట్టల శ్రీనివాస్, పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఇంటర్ అడ్మిషన్లు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణయ్‌కుమార్ చెప్పారు. ఈనెల 16 నుంచి 25వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-ఖానాపురం

మండలములోని బోటిమిదితండాలో గుడుంబా తయారీ స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి అందించిన వివరాల ప్రకారం మండలంలోని బోటి మీదితండా గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారుచేసి విక్రయిస్తున్నారనే సమాచారంతో మంగళవారం గుడుంబా స్థావరాలపై దాడులు చేసి భూక్యా జ్యోతి నివాసంలో సోదాలు నిర్వహించి 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, నిల్వ ఉంచిన 530 లీటర్ల పులియబెట్టిన బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి, కాని స్టేబుల్ మహేందర్, సుమన్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియా లెవెల్ డ్యాన్స్ కాంపిటీషన్స్



నవతెలంగాణ-హనుమకొండ

మెగాకమల ఏరోబిక్స్ డ్యాన్స్, క్రాంతి క్రియేటివ్ ఈవెంట్ సంయుక్తంగా ఇండియా లెవెల్ డాన్స్ కాంపిటీషన్స్ ఈనెల 26, 27న అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్నట్లు మెగా కమల ఎరోబిక్స్, క్రాంతి క్రియేటివ్ నిర్వాహకులు తెలిపారు. మంగళవారం వారు వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఈనెల 26 27న హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో ఈపోటీలు నిర్వహిస్తున్నామని ఇందులో సోలో మరియు గ్రూప్ జూనియర్స్, సీనియర్స్ విభాగాలు ఉన్నాయని క్లాసికల్ డ్యాన్స్ బెస్ట్ పర్ఫార్మెన్స్ కింద రూ.5వేలు గ్రూపు బెస్ట్‌పర్ఫార్మెన్స్‌కి రూ.10వేలు సోలో డాన్స్‌కి రూ.5వేలు నగదు ప్రోత్సాహక బహుమతి ఇస్తామని పార్టిసిపేషన్ చేసిన ప్రతిఒక్కరికి సర్టిఫికెట్ తోపాటు ప్రథమ, ద్వితీయ, తృతీయతో పాటు ఐదు కన్సోలేషన్ బహుమతులు ఇస్తామని తెలియజేశారు. ఇందులో ఎంట్రీ ఫీస్ సోలోకి రూ.500లు, గ్రూప్‌కి రూ.700లు అన్నారు. పూర్తి వివరాలకు 9704056531 ,798924025 నంబర్లలో సంప్రదించాలని కోరారు ఈ సమావేశంలో జి.క్రాంతికుమార్, రాజ్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలుశిక్ష

నవతెలంగాణ-కాజీపేట

మద్యం సేవించి వాహనాలను పట్టుబడిన వారిలో ఒకరికి జైలు శిక్ష విధించడం జరిగిందని కాజీపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ పుష్పారెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బంది వాహనాలను నిర్వహిస్తుండగా మద్యం సేవించి పట్టుబడిన వారిని మంగళవారం కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే విద్యాసాగర్‌రావు ఒకరికి రెండురోజులు జైలుశిక్ష విధించగా వారిని మహబూబాబాద్ సబ్‌జైలుకు తరలించడం జరిగింది. మరో 9మందికి రూ.21వేలు జరిమానా విధించినట్లు తెలిపారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నెక్కొండ

తాటి చెట్టుపై నుంచిపడి గీతకార్మికుడు గాయాలపాలైన సంఘటన మండలంలోని బంజరుపల్లిలో మంగళవారం జరిగింది. కుటుంబ సభ్యులు, తోటి గీత కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం బంజరుపల్లికి చెందిన జనగాం వీరస్వామిగౌడ్ గీతవృత్తిలో భాగంగా తాటివనంలోకి వెళ్లి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారికింద పడడంతో నడుము, కాలు విరగడం జరిగింది. తీవ్ర గాయాలైన వీరస్వామిగౌడ్‌ను చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలించారు.

గీత కార్మికుడిని ఆదుకోవాలి

ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలైన వీరాస్వామిగౌడ్‌కు ప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరు చేసి ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా సలహాదారు, నెక్కొండ మాజీ వైస్ ఎంపీపీ ధోనికేల సారంగపాణి గౌడ్, ఎంపీటీసీ వాగ్య నాయక్, జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, బొల్లెపెల్లి రాజు గౌడ్, జనగాం శ్రవణ్ గౌడ్, నాగపూరి పవన్ గౌడ్, జనగాం మధు గౌడ్ తదితరులు పరామర్శించారు.

కర్ణాటక సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన భారతి,పద్మ



నవతెలంగాణ-పర్వతగిరి

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారం లోకి రావడం హర్షణీయం అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కూరాకుల భారతి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మలు నూతన ముఖ్యమంత్రి సీతారామయ్య, మస్కీ ఎమ్మెల్యే బసవగౌడ్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరంవారు మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం లో కేసీఆర్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల తో ఇప్పటికే విసుగు చెందారని త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే రీతిలో ఘనవిజయం సాధించి అధికారం లోకి రావడం ఖాయం అని వారు జోస్యం చెప్పారు.

జేపీఎస్‌ల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-నర్సంపేట

కాంట్రాక్టు పద్ధతిలో నియమాకమైన కార్యదర్శుల సమస్యలను సీఎం కేసీఆర్, పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, గ్రామ కార్యదర్శులు కూస రంజిత్, అజయ్, విష్ణు, సురేష్, మధు, రాజకుమార్, భాను, ప్రకాష్, రమ్య, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ ప్రతిభతో విజేతలుగా నిలవాలి : ఏసీపీ





నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ క్రీడా మైదానంలో సిఎం కప్-2023 లో భాగంగా మండల స్పోర్ట్స్ కమిటీ పర్యవేక్షణలో మే 16, 17 తేదీలలో మండలస్థాయి క్రీడా పోటీలు వాలీబాల్, కబడ్డీ, కోకో, హైజంప్, లాంగ్ జంప్, అథ్లెటిక్స్ అటల పోటీలను పరకాల ఏసిపి శివరామయ్య ప్రారంభించారు. అనంతరం ఏసిపి శివరామయ్య మాట్లాడుతూ పిల్లలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆటలు ఆడి విజేతలుగా గెలిచి తమ తమ ప్రతిభను నిరూపించుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు. సిఐ కిషన్ మాట్లాడుతూ ఆటలు మండల స్థాయి నుండి గెలిచి తర్వాత జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి వరకు ఆటలు ఆడి గెలుపొందాలని సూచించారు. తను స్పోర్ట్స్ కోట నుండి పోలీసుశాఖకు ఎంపికయ్యా నని మీరు కూడా ఆటలు బాగాఆడి జీవితంలో స్థిరపడాలని అన్నారు. అనంతరం ఎంపీపీ, జెడ్పిటిసి, గ్రామ సర్పంచ్, పరకాల ఏసిపి, సిఐ, ఎస్సై కలిసి పిల్లలతో వాలిబాల్ ఆట ఆడారు. ఈ కార్యక్రమంలో నడికూడ తహసిల్దార్ మహేందర్, సిఐ కిషన్, ఎస్ఐ శివకష్ణ, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జెడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్, స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు, నడికూడ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, వైస్ఎంపీపీ చందా కుమారస్వామి, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ బొల్లె బిక్షపతి, ఉప సర్పంచ్ కిన్నెర మణి తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : సీఎంకప్ 2023 క్రీడా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆటల పోటీలు రెండవ రోజు కొనసాగాయి. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో క్రీడాకారులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోమి అజ్మీరా, ఎంపీడీవో చక్రాల సంతోష్‌కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, ఆర్ఐ మంద భారతి, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దారుఢ్యంతోపాటు వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్ అన్నారు. మంగళవారం సీఎంకప్ మండలస్థాయి రెండవ రోజు పోటీల్లో భాగంగా వాలీబాల్ ఫైనల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత చెడుఅలవాట్లకు బానిస కాకుండా ప్రతి రోజు గ్రామాల్లోని క్రీడాప్రాంగణాల్లో ఆడుకోవాలని కోరారు. ఆటలు ఆడడం వల్ల శారీరక అభివద్ధి తో పాటు బహుమతులు సాధించడం, స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందవచ్చని అన్నారు. మండల స్థాయి విజేతలకు బహుమతి, సర్టిఫికెట్‌ల ప్రదానోత్సవం రేపు ఉదయం ఆత్మకూర్ జెడ్పీఎస్ఎస్ లో జరుగుతుందని సిఎంకప్ కన్వీనర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎస్ఐ ప్రసాద్, ఎంపీవో చేతన్‌రెడ్డి, పీడి గ్రేస్, పిఈటీలు శ్రీధర్, కిషన్,పంచాయతీ కార్యదర్శులు,షరీఫ్, పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్-2023 క్రీడలు

శాయంపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో, గ్రామపంచాయతీ నిర్మించిన క్రీడా ప్రాంగణంలో గత రెండు రోజులుగా జరిగిన సీఎంకప్ - 2023 మండల స్థాయి క్రీడలు మంగళవారంతో ముగిసినట్లు క్రీడల కన్వీనర్, ఎంపీడీవో అమంచ కష్ణమూర్తి తెలిపారు. సీఎం కప్ క్రీడలలో వాలీబాల్ టోర్నమెంట్ కు 6 టీములు పోటీ పడగా మైలారం టీం ప్రథమ శ్రేణిలో నిలిచిందన్నారు. కబడ్డీ టోర్నమెంట్లో 7 టీములు పోటీ పడగా శాయంపేట టీము ప్రథమ శ్రేణిలో నిలువగా, రన్నింగ్ 100 మీటర్ల పరుగు పందెంలో బాలికల విభాగంలో టి. శ్వేత, బాలుర విభాగంలో కొలగాని రమేష్ ప్రథమ శ్రేణిలో నిలిచారన్నారు. కోకో టోర్నమెంట్లో 4 టీంలు పోటీ పడగా, శాయంపేట టీం ప్రథమ శ్రేణిలో నిలిచిందన్నారు.

మండల స్థాయిలో ప్రథమ శ్రేణిలో నిలిచిన టీములను జిల్లా స్థాయిలో జరిగే టోర్నమెంట్ లకు పంపించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కబడ్డీ, కోకో టోర్నమెంట్లో ప్రథమ స్థానంలో నిలిచిన శాయంపేట క్రీడాకారులను స్థానిక సర్పంచ్ కందగట్ల రవి అభినందించారు. ఇదే ఉత్సాహంతో క్రీడలలో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచి గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ క్రీడలలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, పిఈటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యమని డాక్టర్ క్రాంతికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని యూపీహెచ్‌సీ ఆవరణలో డెంగ్యూ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ కేంద్ర కీటక జనితవ్యాధుల నియంత్రణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ దోమల వల్ల అనేక వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాయని వాటి నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కోరారు. దోమల పెరగకుండా పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్ వైజర్లు లీల, లచ్చులు, హెల్త్ అసిస్టెంట్లు కందుకూరి సంతోష్ కుమార్, నగేష్,



ఇంద్రసేనారెడ్డి, రాజుకుమార్, ప్రశాంతి, రజిత, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కమలాపూర్ : డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రతిఒక్కరు పలు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రేణుకఅన్నారు.మంగళవారం మండలంలోని కన్నూర్ గ్రామపంచాయతీలో డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ ఉప్పల్ వైద్య సిబ్బంది కీటక జనిత వ్యాధుల నియంత్రణ, అవగాహన నిమిత్తం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రేణుక మాట్లాడుతూ చుట్టూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూవ్యాధివ్యాప్తి చెందకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కనకలక్ష్మి, ఏఎన్ఎం లు ఇందిరా ప్రియదర్శిని, రజిత హెల్త్ అసిస్టెంట్ మేల్ ప్రభాకర్. ఆశ కార్యకర్తలు కృష్ణవేణి, మంజుల, సరిత. అంగన్వాడి కార్యకర్తలు కవిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలి

ఆర్‌పీఐ జిల్లా అధ్యక్షుడు పసుల రవి కుమార్



నవతెలంగాణ-సుబేదారి

అర్హులైన పేదలకుడబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆర్‌పీఐ జిల్లా అధ్యక్షుడు పసుల రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండ కలెక్టరేట్ ఎదుట ఆర్‌పిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ మాట్లాడారు. దళితబంధులో ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేకుండా అర్హులను ఎంపిక చేయాలని కోరారు. దళితబంధులో అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎంఎల్‌ఏను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షులు సరిగొమ్ముల స్నేహలత, బండారి సుధాకర్, బాబురావు, రవీందర్, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి డివిజన్లో ఆర్ఆర్ఆర్ సెంటర్ ఏర్పాటు

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

ప్రతి డివిజన్‌లో ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్,రీయూజ్,రీసైకిల్) సెంటర్ లను ఏర్పాటు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు.మంగళవారంప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో సానిటరీ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బందితో జరిగిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థంతంగా నిర్వహించుటకు తగుసూచనలుచేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 20 నుండీ జూన్ 5 వరకు మేరాలైఫ్ స్వచ్ఛషేహర్ కార్యక్రమం నిర్వహించ నున్న నేపథ్యంలో బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్‌లలో ప్రతి డివిజన్ కు ఒక ఆర్.ఆర్.ఆర్. సెంటర్‌ను ఏర్పాటు చేయాలని,ప్రజలు వినియో గించిన పునరుత్పత్తి చేసే వస్తువులైన ప్లాస్టిక్, బట్టలు,పుస్తకాలు,పాదరక్షలు అందజేసేలా చూడాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ల సహకారం తో ఈ నెల 18,19 తేదీలలో స్థానికం గా ఉండే, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియే షన్లతో అవగాహన సదస్సులు,ర్యాలీలు నిర్వహిం చి నగర ప్రజల్లో చైతన్యం కలిగించాలని చెప్పారు. ఈ నెల 20 వ తేదిన అన్ని డివిజన్లలో ఆర్ఆర్ఆర్ కేంద్రాలు ప్రారంభ మయ్యేలా చూడాలని తెలిపారు. జూన్ 5వరకు అన్ని డివిజన్‌లలో ప్రతిరోజూ ఉదయం. 7 నుండి మధ్యాహ్నం1 వరకు కేంద్రాలు పనిచేస్తాయని మేయర్ తెలిపారు.ఉత్తమ ప్రతిభ కరబరచిన ఆర్ ఆర్ ఆర్ సెంటర్ కు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్.ఓ డాక్టర్. రాజేష్, సానిటరీ సూపర్వైజ ర్ సాంబయ్య, టీ ఎం సీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న ప్రభుత్వం

టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-శాయంపేట

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు విమర్శించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రాంగణంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి పరిశీలించారు. అక్కడే ఉన్న రైతు చల్లా శ్రీనివాసరెడ్డితో మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం మక్కల కొనుగోలుకు ఎకరాకు 26 క్వింటాళ్లమాత్రమే కొనుగోలు చేయాలని నిబంధన పెట్టడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మిగిలిన పంట ఎవ్వరికి అమ్ముకోవాలని సీఎంను ప్రశ్నించారు. సీఎం కేసీఆర్, సివిల్ సప్లై శాఖ మంత్రి తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఇచ్చిన హామీప్రకటనలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, కుకిడి రాజేశ్వరరావు, చింతల రవిపాల్, బాసని మార్కండేయ, వడ్డేపల్లి శ్రీనివాస్, మాదిరెడ్డి ప్రపంచరెడ్డి, మారపల్లి రాజు, కట్టయ్య, రాజేందర్, చిరంజీవి, శివాజీ, శంకర్ పాల్గొన్నారు.

దూప ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిల్స్ పంపిణీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దూప ఫౌండేషన్ అధ్యక్షుడు చల్లా అమరేందర్‌రెడ్డి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, దూప ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవలవెల్లడైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ శ్రేణి మార్కులు సాధించిన విద్యార్థునులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రథమశ్రేణి మార్కులు సాధించిన విద్యార్థినీలను అభినందించి నేటిపోటీ ప్రపంచంలో నిరంతరం కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్, గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ కళాశాలలో చదువుతూ ప్రతిభగల విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బంది కాకూడదన్న ఆలోచనతోనే సైకిళ్ళ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆనంతరంచల్లా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచిగా చదివే విద్యార్థులకు భవిష్యత్తులో కూడా దూప ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించడానికి ముందుకు వచ్చిన శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు రాజేష్‌రెడ్డి, రంజిత్ రెడ్డి, అక్షయ్ యాదవ్, రాజేష్ గౌడ్ జూనియర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థకు రిఫ్రిజిరేటర్ బహూకరణ

హనుమకొండ చౌరస్తా : జిల్లా గ్రంధాలయం సంస్థ హనుమకొండ లోని గ్రంథ పాఠకులకు వేసవి కాలం దష్ట్యా రిఫ్రిజిరేటర్‌ను జిల్లా గ్రంథలయ సంస్థకు చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, గ్రంథాలయం సిబ్బందికి సమక్షంలో దూప ఫౌండేషన్ ప్రతినిధులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, ఫౌండేషన్ నిర్వాహకులు అధ్యక్షులు చల్లా అమరేందర్ రెడ్డి, రాజేష్ రెడ్డి, రంజిత్ రెడ్డి, రాజేష్ గౌడ్, అక్షయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

హనుమకొండ ధూప ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఓయాసిస్ అనాధ ఆశ్రమంలో మంగళవారం 50 మంది అనాధ పిల్లలకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమం ఒయాసిస్ నిర్వాహకులు చంద్ర ప్రకాష్, ధూప ఫౌండేషన్ ఆర్గనైజర్ చల్ల అమరేందర్ రెడ్డి, వీరమల్ల రంజిత్‌రెడ్డి, రాజేష్ రెడ్డి, వినీష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పర్యాటకులకు కనువిందు వండర్ లా

పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తక్కల్లపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-హనుమకొండ

హైదరాబాదులో ఉన్న వండర్‌లా పర్యాటకులకు ఎంతో కనువిందు చేస్తుందని వరంగల్ జిల్లాలోని ప్రజలు కూడా తమ పిల్లాపాపలతో వెళ్లి ఒక రోజు ఆనందంగా గడపవచ్చని హనుమ కొండ పబ్లిక్ గార్డెన్‌వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తక్కల్లపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో వరంగల్ బిజినెస్ డెవలప్‌మెంట్ పార్ట్నర్ టీవీ రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో సమ్మర్ వాల్‌పోస్టర్లు శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజు ఎంతో పని ఒత్తిడిలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ కుటుంబంతో ఉల్లాసంగా గడపటానికి హైదరాబాదులో ఉన్న వండర్‌లాను తప్పకుండా సందర్శించాలని కోరారు.వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరినీ తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

వరంగల్ బిజినెస్ డెవలపెమెంట్ పార్టనర్ టీవీ.రాజుగౌడ్ మాట్లాడుతూ హైదరాబాదులో 50 ఎకరాల విస్తీర్ణంలో వండర్‌లా నిర్మించారని దాదాపు 40 రకాల రైడ్ లు ఉన్నాయని వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు తనను సంప్రదిస్తే కొన్ని రాయితీలు ఉంటాయని ఒకవేళ డైరెక్ట్‌గా పోతే ఎలాంటి రాయితీలు ఉండవని తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి వండర్‌లాకు వెళ్లేవారు తప్పనిసరిగా 9848 929007, 6309059959 మొబైల్ నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వండర్‌లా బీడీ దిలీప్ రెడ్డి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

టీటీపీ పాలనలోనే అన్నివర్గాలకు సమన్యాయం

మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వల్లనే బడుగు బలహీన వర్గాల తోపాటు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం దక్కిందని మాజీ ఎమ్మెల్యే, వరంగల్ పార్లమెంటు పరిశీలకులు బండి పుల్లయ్య అన్నారు. మంగళవారం ములుగురోడ్డు సమీపంలోని సునీల్ గార్డెన్ లో మినీ మహానాడు, ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బండి పుల్లయ్య మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఏర్పడిన టిడిపి అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ అభివద్ధి, పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజశేఖర్, పిట్టల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రవీందర్ గుప్తా, కటకం కుమారస్వామి, రజనీకర్‌రెడ్డి, గ్రేట్ వరంగల్ 14వ డివిజన్ అధ్యక్షుడు పాషికంటి రమేష్, లాసాని నర్సింగరావు, ముంద్రతి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పలువురిని అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ, దేశాయిపేట, ఏనుమాములకు చెందిన పలువురు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మంగళ వారం ఉదయమే వారి వారి ఇళ్లలోకి వెళ్ళిన పోలీసులు భూ వివాదాలకు సంబం ధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలాజీ కుమారస్వామి, జానీ,తూర్పాటి సార య్య, కన్నబోయినరాజు,మల్లేశం,మోహన్‌లను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి


మండలంలోని చింత నెక్కొండలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన తాళ్ళ కుమార్ గత పది సంవత్సరాల క్రితం చెట్టు మీద నుండి పడి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని మంగళవారం స్థానిక సర్పంచ్ గటిక సుష్మ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జీడి ప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జీడి గట్టయ్య,బొమ్మెర రాజు, దబ్బేట చిరంజీవి, కుంట కరుణాకర్, సంకినేని నరేష్, దబ్బేట వెంకటయ్య, తోట రాజు, బత్తుల ఐలయ్య కుల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పర్వతగిరి

పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని,విద్యార్థులు మోడల్ స్కూళ్లలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో చేరాలనుకునే ఆసక్తి గల వారు ఈనెల 16 నుంచి 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జీ ప్రిన్సిపాల్ పి.వి.వి. గణేష్ మంగళవారం తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో ఒక్కో గ్రూపులో 40 సీట్లు ఉంటాయని పేర్కొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ మండల అధ్యక్షుడుగా గారే జయరాజ్



నవతెలంగాణ-పర్వతగిరి

జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్‌హెచ్‌ఆర్‌సి పర్వతగిరి మండలశాఖ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గారే జయరాజ్ ను నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గూ డూరు మాంచాలక్క తెలిపారు. నేడు వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం లో మంగళవారం జిల్లా అధ్యక్షుడు సౌరం జితేందర్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ నియామక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మండల నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడుగా గారే జయరాజ్, ప్రధాన కార్యదర్శి జేరిపో తుల వంశీకృష్ణ,ఉపాధ్యక్షుడు కాసర్లరాజు, సంయుక్త కార్యదర్శి బానోత్ రమేష్, ప్ర చార కార్యదర్శిగా భూక్య ప్రవీణ్,ఈసి మెంబర్లుగా మచ్చ రవి, భార్గవ్, పాషా, ప్రణీత్‌లను నియమించారు. ఈ సందర్భంగా మాంచాలక్క మాట్లాడుతూ ప్రజల కు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జాతీయ మానవ హక్కుల కమిటీ స్థాపించబడిందని ఆమె స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ గొరపూడి భాస్కర రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బాలినే లక్ష్మి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్, జిల్లా సంయుక్త కార్యదర్శి గుణదల మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పర్వతగిరి మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి జయరాజు, వంశీకృష్ణలు మాట్లాడుతూ తమకు అప్పగించిన ఈ పదవిని బా ధ్యతాయుతంగా నిర్వహిస్తామన్నారు.

హ్యూమన్ రైట్స్ ఆదిత్యసాయికి సన్మానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర పీఆర్‌వోగా కొల్లూరు ఆదిత్యసాయిని నియమించినందుకు గాను ఆసంస్థకు అభినందనలు తెలుపుతూ రజకసంఘం ప్రతినిధులు, శానిటరి అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని ఆదిత్యసాయిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర రజకఅభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ రావులసుదర్శన్ మాట్లాడుతూ సమాజం పట్ల వారికున్న సేవాభావం, కరోనా పరిస్థితుల్లో వారు ఆదుకున్న తీరు, బ్లడ్‌బ్యాంకుతో ఏక్షణమైనా ఎవరికి ఆపదలోఉన్న గంటలో వారికి కావాల్సిన గ్రూప్ రక్తదానం చేసేంత శక్తి కలిగినటువంటి వ్యక్తిని మనంసత్కరించుకోవాల్సిన అవస రం ఎంతైనాఉందన్నారు.ఈ కార్యక్రమంలోఉమ్మడి జిల్లాల రజక సంఘం అధ్య క్షులు పారుపల్లి రవికుమార్, శానిటరివర్కర్స్ యూనియన్ ప్రతినిధి సుంకరి రాజు, వరంగల్ జిల్లా రజక అభివృద్ధి సంస్థ అధ్యక్షులు కత్తెరపల్లి వేణు, హనుమకొండ మడెల్‌స్వామి దేవాలయ ప్రధాన కార్యదర్శి సంతు, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షుడు రావుల రాజేష్, కక్కెర్ల హరిగౌడ్‌లు పాల్గొని అభినందించి సత్కరించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలి



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

మండలంలో ఓడిసిఎంఎస్ ఆధ్వర్యంలో అప్పలరావుపేటలో ధాన్యం, తోవనపల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎంపీటీసీ హసన్ రమాదేవి, సర్పంచ్‌లు ఫకీర్, కుమార్‌లతో కలిసి నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఆరుగాలంపండించిన పంటలను దళా రులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం రైతన్నలకు అందుబాటులో కొను గోలు కేంద్రాలను ఏర్పాటుచేసి గరిష్ట మద్దతు ధరను చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, అప్పలరావుపేట, ఎంపీటీసీ యాసం రమాదేవి, మాజీమార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, తోపనపల్లి, వెంకటాపురం సర్పంచులు ఫకీర్, కుమార్, యాసం బాలకృష్ణ, ఉప సర్పంచ్ బండారు సమ్మయ్య, బోడుపల్లిరాజు, గుద్దేటి దామోదర్, యాసమ్ శ్రావణ్, కొయ్యడి శ్రీనివాస్, బలపటి రాజు, కరుణాకర్, వీరారెడ్డి, హరికృష్ణ, వెంకన్నలు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నేత్రదానం వల్ల ఇద్దరు అంధులకు చూపు వస్తుందని తెలంగాణ నేత్ర అవయవ శరీరదాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ ముచ్చర్లకు చెందిన ఓరుగంటి లక్ష్మి(80) మంగళవారం మరణించగా కుటుంబ సభ్యుల అంగీకారంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఎల్వీప్రసాద్, ఐటెక్నీషియన్ నరేందర్‌ల ద్వారా కార్నియా సేకరణ (నేత్రదానం) చేశా రు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నేత్రదానం వల్ల ఇద్దరు అంధులకు చూపునివ్వడంతో పాటు నేత్ర వైద్య విద్యకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో గణపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజమణి, సుజాత, వెంకట్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బండ సాయిరెడ్డి, రవీందర్, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ పండుగలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మణిక్యాపురం గ్రామంలో జాతీయ అ వార్డు వొస్తాద్ ఒగ్గు రవి, గ్రామ సర్పంచ్ శ్వేత పూర్ణ చందర్ స్వగృహంలో రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్ళెం గ్రామంలో ఉపకులాల నియోజకవర్గం కోఆర్డినేటర్ మారపాక మనోహర్ స్వగృహంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగ కల్లుబోనం ఎమ్మెల్యే రాజయ్య ఎత్తుకుని తీసుకోవచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి జయశ్రీ, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, నాగేందర్, మార్కెట్ డైరెక్టర్ అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం ఇనుగుర్తి మండలం రాజీవ్‌నగర్ తండా,పెద్ద తండాలో నిర్వహించిన దుర్గమ్మ పండుగకు హాజరై ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఇనుగుర్తి మండలం పెద్ద తండా గ్రామంలో జరిగిన దుర్గమ్మ పండుగకు హాజరయ్యారు. చిన్నముప్పారం గ్రామానికి చెందిన భారాస నాయకులు పల్ల వీరేశం (రాము) అత్తమ్మ గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి చంద్ర మోహన్, జెడ్పీటిసి శ్రీనాథ్ రెడ్డి, సత్యనారాయణ రావు, నజీర్ అహ్మద్, నీలం దుర్గేష్, కముటాం శ్రీను, రవీందర్ రెడ్డి, గుండా వెంకన్న, రవి, ప్రవీణ్, భిక్షపతి, రాజు, ఉప్పలయ్య, శేఖర్, భారాస నాయకులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

ఎమ్మెల్సీ కడియం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని శివునిపల్లిలో ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి, అక్కపల్లి గూడెంలో బొడ్రాయి గ్రామ దేవతల ఉత్సవాల సందర్భంగా దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బూర్ల లతాశంకర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు నీల లింగం,ఉపాధ్యక్షులు సంకెళ్ళ రవి, కార్యదర్శి కొండ వేణు, కోశాధికారి నీల సోమయ్య, కమిటీ సభ్యులు, రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ఎంపిటిసి రజాక్, వార్డు సభ్యులు బూర్ల విష్ణు, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి గోరంతల గిరి, నాయకులు మధుసూదన్ రెడ్డి, నీల గట్టయ్య, కోతి రాములు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ నూతన మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జనసేన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ కోఆర్డినేటర్ గాదె పథ్వి కోరారు. మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. మండల నూతన కార్యవర్గం ఎన్నికైంది. మండల అధ్యక్షుడుగా మహమ్మద్ రజాక్, ఉపాధ్యక్షుడిగా రాజేష్, ప్రమోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి అక్కనపల్లి సాయి, ఆర్గనైజర్ సెక్రటరీ చుక్క నవీన్, గాదె విజయ్, సైదులు యాదవ్, సెక్రటరీగా అశోక్, రాజు, కార్యవర్గ సభ్యులుగా మరో ఆరుగురు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పథ్వీ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేపూరి కుమార్, తరుణ్ కళ్యాణ్, యాకయ్య, పవన్, పొదల ప్రవీణ్, నితీష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడోత్సవాల ప్రారంభం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో సీఎంకప్ క్రీడోత్సవాలను మంగళవారం జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, జిల్లా జడ్పీ వైస్ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి ఎంపీపీ బాగుందా నాగజ్యోతిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను గుర్తించి రాష్ట్ర లెవెల్‌లో నిలపాలనని సీఎం కప్ ఉద్దేశమని, గ్రామాల నుండి మండలం, మండలం నుండి జిల్లా, జిల్లా నుండి రాష్ట్ర పరిధిలో క్రీడలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ నవీన్ కుమార్, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదివితే ఉన్నత శిఖరాలు అవరోధించవచ్చు

అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



నవతెలంగాణ-జనగామ

పట్టుదల ఏకాగ్రతతో చదివితే ఉన్నత శిఖరాలు అవరోధించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. మంగళవారం జనగామ పట్టణంలోని ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో ఎస్సీ విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన గ్రూప్ పోటీ పరీక్షల శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పించిన మూడు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమంలో గ్రూపు 2,3,4 పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే(100) మంది విద్యార్థుల కోసం 1500 విలువ గల స్టడీ మెటీరియల్, అందించి మధ్యాహ్న భోజనం కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిబద్ధతతో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎస్. కోర్నిలియస్, ఇంటర్మీడియట్ విద్య అధికారి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయి : ఎంపీపీ

నవతెలంగాణ-పాలకుర్తి

క్రీడలు మానసిక శారీరక, ఆరోగ్యం, ధృఢత్వానికి, దోహద పడతాయని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని వెలుగు బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీటిసి పుస్కూరి శ్రీనివాసరావు,మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ హాజరై పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకుముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్-2023 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. క్రీడల్లో గెలిచిన విజేతలకు ఎంపీపీ నాగిరెడ్డి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భూక్య పాల్ సింగ్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, మండల విద్యాధికారి ఎస్.యాకయ్య ,గ్రామ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ ఆలయంకు గ్రానైట్ విరాళం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం బిచ్యా నాయక్ తండా గ్రామపంచాయతీ లో కనకదుర్గ ఆలయాన్ని నిర్మించాలని ఆ గ్రామపంచాయతీ వాసులు కలిసి నిర్ణయం తీసుకొని నిర్మిస్తుండగా ఆ ఆలయానికి దాతగా వ్యవహరించాలని భారాస నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ను సర్పంచ్,గ్రామ వార్డు సభ్యులు,గ్రామస్థులందరు కలిసి కోరగా స్పందించిన సమ్మిగౌడ్ కనకదుర్గ ఆలయ నిర్మాణానికి ,అలంకరణకు కావాల్సిన గ్రానైట్ అందజేశారు.గ్రానైట్ అందించినందుకు గాను బిచ్యా నాయక్ తండా గ్రామస్థులు సమ్మిగౌడ్ కు కతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు మంగమ్మ-రాములు,భారాస గ్రామ పార్టీ అధ్యక్షులు వాంకుడొత్ రవినాయక్,వార్డ్ సభ్యులు గుగులోత్ రవి, గుగులోత్ శివ,అంగోత్ శివ,వాంకుడొత్ బావ్ సింగ్,ఎమ్ ఆర్ పి ఎస్ కంటిపూడి అరుణ్ కుమార్,యుగేందర్ లు పాల్గొన్నారు.

అనాథ వ్యక్తికి ఆర్థిక సహాయం చేసిన గ్రామస్థులు



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామానికి చెందిన బింగి సత్తయ్య గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతుండగా గ్రామస్తులు ఆర్థిక సాయం చేశారు. వివరాల్లోకి వెళితే బింగి సత్తయ్య అనాథ భార్య పిల్లలు ఎవరూ లేరు, మంచిగా ఉన్నన్ని రోజులు కూలి నాలి చేసుకుంటూ జీవించేవాడు. ఇటీవల కాలుకు గాయం కావడంతో కాలుకు సెప్టిక్ అయి ఇబ్బంది పడుతుండగా గమనించిన కుమ్మరి కుంట్ల గ్రామ యువత గ్రామస్తులందరికీ విషయాన్ని తెలిపి ఆర్థిక సాయం చేయాలని కోరగా గ్రామస్తులు తమ శక్తి మేర సహాయం చేయగా అట్టి ఆర్థిక సహాయంతో 108లో సత్తయ్యను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. ఆస్పత్రికి తరలించిన వారిలో కారు పోతుల రాములు, రాచకొండ రామ్మూర్తి, చిల్ల నిరంజన్, పాక ధర్మయ్య, పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి : ఎస్ఐ విజయ్‌రాజు



నవతెలంగాణ-పెద్దవంగర

వేసవి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని ఏఎస్సై విజయ రాజు అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో యువతతో మాట్లాడి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ వేడిమి నుంచి ఉపశమనం కోసం గ్రామాల్లోని చెరువులు, కుంటలు, బావుల వద్దకు ఈతకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ఎండలు విపరీతంగా పెరిగినందున పిల్లలను ఇంటి నుంచి బయటకు రాకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటుగా, శారీరక ధారుఢ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ విజయ్, స్వాతి, యువకులు పాల్గొన్నారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీలు







నవతెలంగాణ-నెల్లికుదురు

వ్యక్తిగత పరిశ్రమల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని స్థానిక వైద్యాధికారి డాక్టర్ వంశీకష్ణ డాక్టర్ అన్వేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లేకుండా చూడాలని లక్ష్యంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ ఇండ్లలో ఇంటి చుట్టు ప్రక్కల మురికినీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు.ముఖ్యంగా కుళాయిలు కొబ్బరి చిప్పలు నీటి నిల్వ ఉన్నచోట్ల ఈ దోమ ఉండే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, ఈ దోమలు లేకుండా చేసినట్లయితే మనకు డెంగ్యూ వ్యాధి రాకుండా ఉంటుందని అన్నారు. డెంగ్యూ వ్యాధి రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇది మధ్యాహ్న సమయంలో కుట్టే అవకాశం ఉందని, పండుకునే ముందు దోమతెరలు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, పిహెచ్ఎన్ మెరీనా, సూపర్వైజర్లు గోపు రవి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : డెంగ్యూ జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎం హెచ్ఓ మురళీధర్ అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు డెంగ్యూ వ్యాధి నివారణ పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ డెంగీ వ్యాధి దోమల వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ దోమలు నీటిలో పెరుగుతాయని తెలిపారు. మన ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పాడుబడిన ప్లాస్టిక్ వస్తువులు, ఇతర పనికిరాని వస్తువులు ఉంచినట్లయితే వర్షపు నీళ్ల, ఇతరేతర నీరు చేరి ఈ దోమలు గుడ్లు పెడతాయని ప్రతి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను లేకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే దోమల నివారణకు మస్కిటో కాయిల్స్, దోమతెరల ద్వారా నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.డెంగ్యూ విషయంలో జాగ్రత్తగా ఉండాలని గ్రామలలో ప్రతీ శుక్రవారం 'ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మీరజ్, హెల్త్ సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : గూడూరు మండలంలోని అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమునా ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి యమునా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్రతీ శుక్రవారం డ్రై డే ఫ్రైడే అందరూ తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ ర్యాలీలో హెచ్ఈఓ లోక్యానాయక్, పిహెచ్ఎన్ కోమల, హెల్త్ సూపర్వైజర్లు గణేష్, అరుణ, హెల్త్ అసిస్టెంట్ సర్దార్, శీను, ఏఎన్ఎంలు సమ్మక్క సుమలతలు పాల్గొన్నారు.



తూతూ మంత్రంగానే డెంగ్యూ ర్యాలీ

నవతెలంగాణ-దంతాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కార్యక్రమాలు చేపడుతుండగా వాటిని అనుసరించడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు మంగళవారం చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉండగా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో ఆసుపత్రి గేటు వద్దకే వచ్చి వెనుతిరిగివెళ్లారు. ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పించలేదు. దీంతో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. డెంగ్యూవ్యాధి సోకకుండా అవగాహన కల్పించాల్సిన వైద్య సిబ్బంది తూతూ మంత్రంగా ఆసుపత్రి లోనే ర్యాలీ నిర్వహించినట్లు ఫోటోలకు ఫోజు ఇచ్చి వెను తిరగడం పట్ల అసహన వ్యక్తం చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వైద్యాధికారులపై, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వీవోఏల హక్కుల కోసం అందోళనలు







నవతెలంగాణ-గార్ల

కోట్లాడి సాధించుకున్న స్వ రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికులు తమ హక్కుల కోసం అందోళనలు చేయాల్సిన దుస్థితి ప్రభుత్వాల వలన వచ్చిందని మాజీ ఎయంసి చైర్మన్ భూక్య నాగేశ్వరరావు,ప్రజా సంఘాల జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డిలు అన్నారు. తెలంగాణ ఐకేపి వివోఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 30వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో జరుగుతున్న వివోఏల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఉద్యోగుల విషయంలో అనేక వాగ్దానాలు చేసి అమలు చేయడంలో విఫలమవుతున్నారని ఉద్యోగ సంఘాలు అన్నీ కూడా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. నెల రోజులుగా వివోఏలు చేస్తున్న సమ్మెను పట్టించుకోక పోవడం భాధకరం అని ఇప్పటికైనా వివోఏల సమస్యలు పరిష్కరించని ఎడల తెలంగాణలో ఉన్న ప్రజానీకం అందరూ ఏకమై ఉద్యమిస్తారన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఎం.గిరి ప్రసాద్, వార్డు సభ్యులు టి.శ్రీనివాస్ ఉండగా, సమ్మెలో వివోఎల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభారాణి, జిల్లా కన్వీనర్ చింత మౌనిక ,సంఘం మండల నాయకులు ఉమా, వినోద, అనిత, అరుణ, చంద్రకళ, వీరలక్ష్మి, లక్ష్మి, వెంకటలక్ష్మి, స్వాతి, శారద, రజిని, సరిత, కల్పన, రమా, సునీత, జ్యోతి, సురేష్, విజయ్ కుమార్, మనోహర్, మంగ్యి, సైదులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ కనికరించక మొండి వైఖరిగా ఉండటం ఈ ప్రభుత్వానికి న్యాయమా అని వివోఏల సంఘంమండల అధ్యక్షుడు తుప్పతూరి మంజుల ఆదిలక్ష్మి శ్రీను, యాకామ్మ రాధిక అన్నారు. మండల కేంద్రంలోని వివోఏల నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 30వ రోజు చేరుకున్న సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత వివోఏల ఎకౌంట్లో సమాన పనికి సమాన వేతనం లెక్క ప్రకారం 26 వేల రూపాయలను జమ చేయాలని, వివోఏలకు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్తో మండు ఎండల్లో నెల రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నామన్నారు. ఎండలకు తట్టుకోలేక పూర్తిస్థాయిలో అన్నాలు తినలేక లేక త్రాగడానికి కూడా కొన్ని సెంటర్లో నీరు లేక మేము నిరసన చేస్తుంటే మమ్ములను ప్రభుత్వం గుర్తించకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. కనీసం ప్రభుత్వం అధికారులు మా సంఘ రాష్ట్ర నాయకులు చర్చించకపోవడం ఎంతవరకు మీకు ధర్మం అని వారు అంటున్నారు. అంటే ప్రభుత్వ దృష్టిలో వివోఎలము చనిపోయిన ఈ ప్రభుత్వానికి ఎలాంటి బాధ లేదా..? అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యాకన్న, స్వప్న, రేణుక, కవిత, శ్రీను, శారద, బాలాజీ, ఉమా, యాకన్న, ఉషా, ఉపేందర్, నాసియాద్ బేగం, శ్వేత పాల్గొన్నారు.

గూడూరు : విఏవోలు తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన నిరాహార దీక్ష మంగళవారం నాటికి 30 రోజులకు చేరింది. ఈ సమ్మెలో గూడూరు మండల వివోఏల యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి పురుషోత్తం, కోశాధికారి మల్లెబోయిన శ్రీలత, క్లస్టర్ బాధ్యులు భారతి, లక్ష్మయ్య మల్లేష్, బాలు, పద్మ, శారద, రమేష్, శారదా, సుజాత లు పాల్గొన్నారు.

కార్మిక శాఖ అధ్వర్యంలో వైద్య పరీక్షలు

నవతెలంగాణ-గార్ల

భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు కార్మిక శాఖ అధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకొని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని హెల్త్ క్యాంపు ఇన్ చార్జ్ జి.శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నూతన భవనంలో మంగళవారం భవనా నిర్మాణ రంగ కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం జిల్లా సహాయ కార్మిక కమిషనర్ జగదీష్, సహాయ కార్మిక అధికారి రమేష్‌ల ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు నిర్వహించనున్న సిఎస్‌సి ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. భవననిర్మాణ సంక్షేమ బోర్డు కార్మిక శాఖ జారీ చేసిన కార్డు, ఆధార్ కార్డు కలిగిన కార్మికులకు ఉచితంగా రక్తపోటు, మధుమేహం, ఆడిటరీ స్క్రీనింగ్ (చెవి) కంటి చూపు స్క్రీనింగ్, ఊపిరితిత్తుల సామర్థ్య పనితనం, మూత్ర, టి3 టి4 థైరాయిడ్, సీఈపే క్యాన్సర్, హెచ్ఐవి, హెపటైటిస్ బి అండ్ సి, గుండెకు సంబంధించిన ఈసీజీ తదితర యాభై రకాల పరీక్షలను ఆయా రంగాల వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. వివిధ రకాల పరీక్షల ద్వారా వ్యాధిని ముందుగానే గుర్తించి, అధునాతన వైద్య చికిత్సల కోసం సిఫార్సు చేసిన ప్రభుత్వ ఆసుపత్రిలో సులభంగా చికిత్స పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ మేస్త్రీలు జడ శ్రీను, ఎస్.కె మౌలానా, గోవింద్, యాదగిరి, లల్లు,రవీందర్, ఎల్లయ్య సత్యం, నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్ద వెంకటేశ్వర్లు, కార్మికులు గోపి, మంగమ్మ, ప్రమీల, నరసింహారావు, శ్రావణి, సరోజ, సురేష్ పాల్గొన్నారు.

జనగామలో పోలీసుల విస్తృత తనిఖీలు



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు.డిసిపి సీతారాం ఆదేశాల మేరకు మంగళవారం ఏసీపీ దేవేందర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలు పాటించని ఎనిమిది వాహనాలను సీజ్ చేసి 50 వేల రూపాయల ఫైన్ విధించారు.ఈ సందర్భంగా ఏసీపీ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లే వాహనదారుడు తప్పక హెల్మెట్ ధరించి తన ప్రాణాన్ని రక్షించుకోవాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని మృతి



నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని నాగారం గ్రామంలో కెనాల్ దగ్గర మూడు రోజుల క్రితం ఒక గుర్తుతెలియని వ్యక్తి పడి ఉండగా అతడిని నాగారం సర్పంచ్ భాస్కర్ మంగళవారం జనగామ జిల్లా ఆసుపత్రికి 108 అంబులెన్‌లో తరలించారు. అతడికి మతిస్థిమితం సరిగా లేదు ఆ గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ జనగామ జిల్లా ఆస్పత్రిలో చనిపోయాడు. ఇతనికి తెలిసిన వారు ఎవరైనా ఉంటే లింగాలఘనపూర్ పోలీస్‌లను సంప్రదించాలని ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : సర్పంచ్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మేచరాజుపల్లి సబ్ సెంటర్ పరిధి గ్రామాలలోని ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆ గ్రామ సర్పంచ్ వెలిశాల లక్ష్మీ దేవేందర్ రావు నెల్లికుదురు ప్రాథమిక వైద్య ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ వంశీ కృష్ణ సబ్ సెంటర్ ఎంఎల్‌హెచ్‌పి ప్రసన్న ప్రసన్న తెలిపారు. మండలంలోని మేచరాజుపల్లి గ్రామ సబ్ సెంటర్‌లో పల్లె దావఖానాలో భాగంగా జన ఆరోగ్య సమితి కార్యక్రమాన్ని ఎంఎల్‌హెచ్‌పి ప్రసన్న ఆధ్వర్యంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సబ్‌సెంటర్ పరిధిలోకి వచ్చే గ్రామాల ప్రజలు ఈ సబ్ సెంటర్‌కి వచ్చి వారికి కావలసిన మందులను తీసుకెళ్లాలని వారికొచ్చే జబ్బులను ఇక్కడనే పరీక్ష చేసి మందులు ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకున్నారని అన్నారు. అంతే కాకుండా ఇంతకు ముందున్న దాని కంటే ఎక్కువగా మెరుగైన వైద్య సేవలు ఈ ప్రాంత ప్రజలకు అందించడమే పల్లె బాటలో భాగంగా జనారోగ్య సమితి కార్యక్రమంతో ముందుకు సాగుతుందని అన్నారు. ఇక్కడే బీపీ షుగర్ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నపిల్లలకు డెంగ్యూ టీబీ, మలేరియా ఇతర వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి సంబంధిత మందులను అందజేస్తున్నారని, ప్రజలు ఈ సబ్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సబ్సెంట ర్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు సంబంధిత వైద్య సేవలు అందించేం దుకు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగా వంశీ యాదవ్, ఏఎన్ఎం రజిత, ఆశా వర్కర్లు రాధిక, శోబా, అంగ న్వాడి టీచర్ అరుణ్, సుధాకర్ పాల్గొన్నారు.

విచారణ లేకుండా చర్యలు ఎవరి కోసం : మోహన్‌రావు

నవతెలంగాణ-బయ్యారం

కరీంనగర్ జిల్లా జగిత్యాల ఎస్ఐ అనిల్ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని జీఎంపియస్ (గొర్లు, మేకల పెంపకదారుల సంఘం) మండల అధ్యక్షుడు దూదిమెట్ల మోహన్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ఐ అనిల్ విషయంలో ఎలాంటి విచారణ జరగకుండానే సస్పెండ్ చేయడం ఏమిటని, ఇది కక్షసాధింపు చర్య అని మండి పడ్డారు. ఎస్ఐని సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని, ఒక ఎస్ఐగా ఉన్న వ్యక్తి భార్య ఇద్దరు పసిపిల్లలతో ఎండా కాలం బస్సులో ప్రయాణిస్తోందంటేనే సదరు ఎస్ఐ ఎంతటి నిజాయితీపరుడో, అర్థం చేసుకోవాలన్నారు. నిసిగ్గుగా సస్పెండ్ చేయడమే కాకుండా ఎస్ఐ, ఆయన భార్యపైన, కానిస్టేబుల్ పైన కేసు పెట్టడం సిగ్గు చేటని అన్నారు. ఎస్సై అనిల్ పై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల యాదవ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు.

ట్రైబల్ కమిషనర్‌ను కలిసిన ఉద్యోగ సంఘ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం

పర్యటనలో భాగంగా మంగళవారం ఖమ్మం జిల్లాకి వచ్చిన నేషనల్ షెడ్యూల్ ట్రైబల్ కమిషన్ మెంబర్ అనంత నాయక్‌ను గిరిజన లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, రాష్ట్ర గిరిజన, ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి బంజారా తల పాగ, శాలువాతో సన్మానించారు. జాతీయ ఎస్.టి కమిషన్ మెంబర్ అనంత నాయక్ ను కలిసి తెలంగాణ రాష్ట్రంలో గల పలు గిరిజన, ఆదివాసి సమస్యల పై వినతి పత్రం అందించి, వివిధ సమస్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన లంబాడా హక్కుల సంఘాల రాష్ట్ర నాయకులు బిక్షపతి రాథోడ్, వీరు నాయక్, రాందాస్ నాయక్, మంగిలాల్, రాంచందర్, కృష్ణ నాయక్, రాములు, వినోద్ ఉద్యోగ , విద్యార్థి, మహిళ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-తొర్రూరు

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో మంగళవారం క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వాలీబాల్ క్రీడాకారులతో కలిసి ఆడారు. సీఎం కెసిఆర్ పేరున రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,, సంబంధిత అధికారులు, వివిధ క్రీడల్లో పోటీ పడుతున్న క్రీడాకారులు పాల్గొన్నారు.

పీఆర్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభం...

రూ.20లక్షలు ఎస్‌డిఎఫ్ నిధులతో నిర్మించిన పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంచాయతీరాజ్ కొత్త చట్టాన్ని పకడ్బందీగా తెచ్చారన్నారు. సీఎం కెసిఆర్ వల్లే ఈ రోజు ఏ అవార్డు వచ్చినా అది తెలంగాణకే వస్తున్నాయని మంత్రి వివరించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు తాను మంత్రిగా ఉండటం, తనకు సీఎం అవకాశం ఇవ్వడం పూర్వ జన్మ సుకృతమని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఆశీస్సుల వల్లే ఇది సాధ్యమైందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ రఘువీరా రెడ్డి, ఇఇ సురేశ్, డిసి ప్రసన్నకుమార్, ఎఇలు సురేశ్, యుగంధర్, ఎండిఓ, ఎమ్మార్వో ఇతర ప్రజాప్రతినిధులు, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

తప్పిపోయిన తండ్రిని కొడుకులకు అప్పగింత



నవతెలంగాణ-కొత్తగూడ

పరకాల సమీపంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన ఇనుగాల కొమురయ్య గత రెండు రోజుల క్రితం తప్పిపోయాడు.కాగా మంగళవారం మండలంలోని గుండంపల్లి గ్రామ సమీపంలో తిరుగుతుండగా అటువైపు పనుల నిమిత్తం వెళ్లి వస్తున్న పోగుళ్లపల్లి ఎంపీటీసీ సదయ్య కొమురయ్యను చూసి స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు. ఎంపీటీసీ సదయ్య ఇచ్చిన సమాచారం మేరకు కొమురయ్యను స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించిన ఎస్సై నగేష్ కొమురయ్యను కొడుకు కిషోర్, కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సదయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మూఢనమ్మకాల వల్ల అనర్థాలు : ఎస్సై సతీష్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మూఢనమ్మకాల వల్ల అనర్థాలు అపనమ్మకాలు ఏర్పడతాయని తొర్రూర్ ఎస్సై గంద్రాతి సతీష్ అన్నారు మండలంలోని గుర్తురు గ్రామంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు గ్రామంలో పోలీస్ కళాబందంతో కళాజాత కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ గుట్కా మద్యం సైబర్ నేరాలు మూఢనమ్మకాలు మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై రాంజీ నాయక్ ఎంపీటీసీ మాధవి రమేష్ గౌడ్, గ్రామ పెద్దలు మెరుగు ప్రకాష్, సింగారపు కుమార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మినీ మహానాడుకు తరలిన టీడీపీ శ్రేణులు



నవతెలంగాణ-పెద్దవంగర

వరంగల్‌లో మంగళవారం జరిగిన మినీ మహానాడుకు టీడీపీ మండల అధ్యక్షుడు బైన బిక్షపతి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. మహానాడుకు తరలి వెళ్ళిన వారిలో తెలుగు యూత్ మండల అధ్యక్షుడు శనిగరం యాకాంబ్రం, పాశం యాకయ్య, సోమ వీరన్న, పెద్ది అనిల్, యాకన్న, సంపత్, శ్రీను ఉన్నారు.

అఖిల భారత ఆదివాసీ సదస్సును జయప్రదం చేయాలి



నవతెలంగాణ-గార్ల

ఈ నెల 21న విశాఖపట్నంలోని అల్లూరి సీతారామ రాజు విజ్ఞాన కేంద్రం బిర్సా ముండా హాల్ దాబా గార్డెన్స్‌లో ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్న అఖిల భారత ఆదివాసీ సదస్సును జయప్రదం చేయాలని ఎఐకేయంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు పిలుపు నిచ్చారు. మంగళవారం మండలంలోని శేరిపురం, బాలాజీ తండా, నగరం గ్రామాలలో విశాఖపట్నంలో జరగనున్న ఆదివాసీ సదస్సు గోడ పత్రికను ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసిల హక్కుల పరిరక్షణకై జరుగుతున్న ఈ సదస్సులో అఖిలభారత ఆదివాసి వేదిక ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు సిద్ధమైన మంగయ్య, కల్తి రామకృష్ణ, పి. క్ష్మీనారాయణ, జి.రాంబాబు, వి.అమర్ సింగ్, ఆనంద్, ఎన్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గుర్తురు ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని గుర్తురూ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు గుర్తు మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్లమధ్యంలో చేరాలనుకునేవారు ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. ఎంపీసీ, బైపిసి, సిఇసి గ్రూపుల్లో ఒక్కో దాంట్లో 40 సీట్లు ఉంటాయని అన్నారు.

చికిత్స పొందుతూ కేబుల్ ఆపరేటర్ మృతి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని గుర్తురు గ్రామానికి చెందిన ఓ కేబుల్ ఆపరేటర్ కరెంట్ షాక్‌కు గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ ఎంజీఎం ఆస్పత్రిలో మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఎస్సై గంద్రతి సతీష్ కథనం ప్రకారం గుర్తురు గ్రామానికి చెందిన ఎస్.కె జబ్బర్ (48)అనే కేబుల్ ఆపరేటర్ ఖానాపూరం గ్రామంలోని ఎస్సి కాలనీలో కరెంట్ స్తంభం ఎక్కి కేబుల్ వైర్‌ను సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు పైన ఉన్న కరెంట్ వైర్‌కు తాకడంతో పైనుంచి క్రింద పడడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే తొర్రురులోని ప్రవేట్ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక వైద్యం అందించి, ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించి వైద్యం అందిస్తుండగా ఉదయం మృతి చెందాడు. మృతుడి భార్య ముంతాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని శ్రీనిధి ఫంక్షన్ హాల్‌లో రిటైర్డ్ టీచర్, లయన్ ఈదులకంటి ప్రతాపరెడ్డి కుమారుడి రిసెప్షన్ సందర్భంగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డిలు హాజరై నూతన వధూవరులను దీవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, బాలకిషన్ గౌడ్ ఉన్నారు.



నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
బుధవారం 17 మే 2023
7

మోడల్స్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరానికి గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సుమన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు ఈనెల 16 నుండి 25వ తేదీ వరకు www.tsmodelschool.coma నందు దరఖాస్తు సమర్పించాలన్నారు. ఎంపీసీ. బిపిసి. సిఇసి. ఎం ఈ సి. గ్రూపులలో 40 సీట్లు మరియు పరిమిత సంఖ్యలో బాలికలకు ఉచిత హాస్టల్ సదుపాయం ఈ కళాశాల ప్రత్యేకత అన్నారు. మండలం లోని వివిధ గ్రామాల విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు



విత్తన ధరలు ఖరారు !



నవతెలంగాణ-మల్హర్‌రావు

వానాకాలం సీజన్లో రైతులకు సరాపర చేయాల్సిన విత్తనాల ధరలను తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఖరారు చేసినట్టుగా తెలిసింది. పచ్చిరొట్టె ఎరువులకు అవసరమైన జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలపై 65 శాతం సబ్సిడీని ప్రభుత్వమే భరిస్తూ మిగితా 35 శాతం రైతులే చెల్లించేలా నిర్ణయించింది.దీంట్లో భాగంగా 30 కిలోల జీలుగు బస్తా కొనుగోలు చేస్తే రూ.843, జనుము రూ.918, పిల్లి పెసరకు రూ.1.055 చెల్లించాల్సి ఉంటుంది.వరి, కంది, పప్పు దినుసులు, మొక్కజొన్న, కుసుమ, నువ్వులు విత్తనాలకు రాయితీ లేకుండా పూర్తి ధరలతో విక్రయించనుంది. తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ రానున్న వర్షాకాల సీజన్ కు 10 రకాల వరి వంగడాలను అందుబాటులోకి తెస్తోంది. ఇందులో దొడ్డు, సన్నరకాలకు సంబంధించిన కొత్త, పాత వంగడాలని సరాపర చేయనుంది. రైతులకు 25కిలోల ప్యాకింగ్ తో విత్తన బస్తాలను అందించనుంది.ఇందులో ఉమ వగడం గత సీజన్ నుంచే అందుబాటులోకి వచ్చింది. కొత్తగా కెఎస్ఎం 1638 వంగడం ఈ సీజన్ నుంచే మార్కెట్ లోకి రానుంది.

మరికొన్ని వరి వంగడాల ధరలు ఇలా...

వరి ఎంటియు -1010, ఎంటియు-1,001, ఎంటియు -1,262, ఎంటియు-1,061, ఆర్ఎస్ఆర్- 29,325, ఎస్ఆర్ ఎల్- 34,449, జెజిఎల్- 27,356 ధరలు రూ.3,530 (పాత విత్తనం) ,రూ.3,522 (కొత్త విత్తనం) ధరలను తెలంగాణ విత్తనాభివద్ధి సంస్థ నిర్ణయించింది.

బిందెశ్వరి ప్రసాద్ మండల్ విగ్రహం ఆవిష్కరణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని పట్టణంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఓబిసి రెండవ జాతీయ కమీషన్ చైర్మన్ మాన్య బిందెశ్వరి ప్రసాద్ మండల్ విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, బీపీ మండల్ వారసులు సూరజ్ మండల, హై కోర్ట్ అడ్వకేట్ బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కదిరె కష్ణ, ఎంపీ బొర్లకుంట వెంకటేష్ నేత, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ తెలంగాణ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కవి రచయిత ప్రజా గాయకుడు జయరాజు , దేగ సమ్మయ్య వాసు కె యాదవ్ , మంథని మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ పాల్గొన్నారు. ఇదే రోజు పుట్ట మధు జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహదేవపూర్ మండల అధ్యక్షులు కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు ఎంపీపీ రాణిబాయ్ కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ మమత మనోహర్ సహకార బ్యాంకు చైర్మన్ సల్లా తిరుపతి రెడ్డి మహాదేవపూర్ సర్పంచిశ్రీపతి బాబు మహాదేవపూర్ మండలంలోని టీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



పంకెన గ్రామంలో పుట్టమధన్న జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- పలిమెల

మంథనిలో మంగళవారం జరిగిన బీపీ మండల్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామం నుండి బీఆర్ఎస్ నాయ కులు పెద్ద మొత్తంలో తరలివెళ్లారు. మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతితో కలిసి తరలివెళ్లారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు హాజరై ముఖ్య నాయకుల ప్రసంగాలను విన్నారు. సభకు వెళ్లి వచ్చిన అనంతరం పుట్ట మధన్న జన్మదిన వేడుకలు పంకెన గ్రామంలో ఘనంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి నిర్వహించారు. కార్యకర్తలు, పుట్ట మధన్న అభిమానులు ఆనందంతో బాణసంచాలు కాల్చారు. నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పుట్ట మధు గెలుపు ఖాయమని, బహుజనులు ఏకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్షులు కమ్మల రంజిత్, యాదవ సంఘం మండల అధ్యక్షులు మోతె. కిష్టయ్య మహిళ నాయకులు మేకల రాజక్క, కవిత, అనూష, తిరుమల, స్వరూప, నాయకులు పాగె మోహన్. ,గట్టయ్య పాగె సంతోష్, సురేష్,తడుకల మహేష్,రేణికుంట్ల. రమేష్ సడవలి,రాజేష్,దస్తగిరి, ఎర్ని సుధాకర్, కాపుల. సారయ్య కలుగూరీ. సడవలి, మల్లయ్య, పోచయ్య, రంజిత్,సామ్యూల్ తదితరులు, గ్రామస్తులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు హాజరయ్యారు



ఓటర్ నమోదు చేసుకోవాలి

నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, ఆర్డిఓ కుతాటి రమాదేవి

నవతెలంగాణ - ములుగు

కొత్తగా ఓటరుగా నమోదుకై ఫారం 6 పెట్టుకోవాలని ,ఓటరు జాబితాలో గల ఓటర్ల వివరాల సవరణలు ఫారం 8 పెట్టుకోవాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, అర్డిఓ కుతాటి రమాదేవి తెలిపారు.ములుగు జిల్లా ఓటరు జాబితా నిష్పాక్షిక రూపకల్పనలో రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం ఆవశ్యకం పైన తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేర 109-ములుగు నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి,అర్డిఓ కుతాటి రమాదేవి మంగళవారం ములుగు జిల్లా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం (ప్రతీ వారం) నిర్వహించారు. దీనిలో భాగంగా 4 అర్హత తేది (01 జనవరి, 01 ఏప్రిల్,01 జులై, 01 అక్టోబరు) ఆధారంగా ఓటర్ల జాబితా ముద్రణ గురించి సమీక్షించి, ఓటరుగా నమోదుకై అభ్యర్ధనలు, అభ్యంతరాలు, ఓటరు జాబితాలో సవరణలకై అభ్యర్ధనలు (క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్) జాబితాలను ములుగు జిల్లా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించారు. ములుగు నియోజకవర్గ ప్రాంత ఓటర్లందరూ వారి ఓటును తమ తమ బూత్ లెవల్ అధికారి,సహాయ ఓటరు నమోదు అధికారి(తహసిల్దారు),ఓటరు నమోదు అధికారి(రెవెన్యూ డివిజనల్ అధికారి) ములుగు నియోజకవర్గం కార్యాలయంనందు ఓటరు జాబితాలో సరి చూసుకోవాలని, కొత్తగా ఓటరుగా నమోదుకై ఫారం 6 పెట్టుకోవాలని ,ఓటరు జాబితాలో గల ఓటర్ల వివరాల సవరణలు ఫారం 8 పెట్టుకోవాలని, 109 ములుగు నియోజకవర్గంలోని గురించి 109 ములుగు నియోజకవర్గం కె.రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ,డిటి ఎలక్షన్ కె విజయకుమార్,సీనియర్ సహాయకులు వి మనోహర్ ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

2023 -24 విద్యా సంవత్సరంలోములుగు, భూపాలపల్లి జిల్లాలోని గిరిజన బాల బాలికల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రైవేటు పాఠశాలలో చేరేందుకు గిరిజనుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సంవత్సర ఆదాయం రూరల్ వారికి రూ. 1.50లక్షలు, అర్బన్ వారికి రూ. 2లక్షల లోపు కలిగి ఉండాలన్నారు. ఈనెల 18వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ సాయంత్రం లోపు ఐటీడీఏ డీడీ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుదన్నారు. జూన్ 7వ తేదీన ఐటీడీఏ పీఓ అంకిత్ సమక్షంలో ఐటీడీఏ కార్యాలయంలో డ్రా పద్దతిలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ములుగులో 60 సీట్లు ఉండగా అందులో 3వ తరగతికి 50శాతం, 5వ తరగతికి 25శాతం, 8వ తరగతికి 25 శాతం కల్పించగా పదిశాతం షెడ్యూల్ ఏరియాకు 6 సీట్లు, 80శాతం ఎస్టీ జనరల్‌లో 54 సీట్లు కల్పించడం జరుగుతుదన్నారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు పది పీజీటీలకు 3 సీట్లు, పది శాతం షెడ్యూల్ ఏరియా 3 సీట్లు, 80శాతం ఎస్టీ జనరల్‌లో 24 సీట్లు కల్పించగా మొత్తం భూపాలపల్లి 30 సీట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మొత్తం 90 సీట్లలో 33 శాతం బాలికలకు కేటాయించడం జరిగిందన్నారు. కుల ధవీకరణ పత్రం, ఆదాయం, నివాసం, బోనఫైడ్, ఆదార్‌కార్డు, పుట్టినతేదీల ధవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 8919761105 సంప్రదించాలన్నారు.

మహాదేవపూర్ : ములుగు,జయశంకర్ జిల్లాలోని గిరిజన విద్యార్థుల నుండి బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద 2023-24 సంవత్సరానికి గాను 3,5, 8వ తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏటూరునాగారం డిప్యూటీ డైరెక్టర్ దేశి రామ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మొత్తం 60 సీట్లకు గాను 30 ములుగు జిల్లాకు,30 జయశంకర్ జిల్లాకు కేటాయించినట్లు వెల్లడించారు. మూడవ తరగతిలో 50శాతం సీట్లు, ఐదవ తరగతి లో 25శాతం, ఎనిమిదవ తరగతి లో 25 శాతం సీట్లు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం సీట్లలో 33 శాతం బాలికలకు కేటాయిస్తున్నట్లు గిరిజన జనాభాలోని వివిధ గిరిజన తెగల జనాభా ప్రాతిని ధ్యానికి సీట్లు కేటాయించబడతాయని తెలిపారు. ప్రతి కుటుంబం నుండి ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రవేశానికి విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1,50,000/-, మున్సిపాలిటీ పరిధిలో రెండు లక్షల లోపు ఉండాలన్నారు. దరఖాస్తుతో పాటు మీసేవ నుండి పొందిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, మున్సిపల్ కమిషనర్ లేదా తాసిల్దార్ జారీ చేసిన జనన ధ్రువీకరణ, రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతులను జత పరచాలని సూచించారు. ధరఖాస్తు ఫారాలు ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయం లో ఈనెల 18వ తేదీ నుండి వచ్చేనెల 2వ తేదీ వరకు స్వీకరించి ఏడవ తేదీన డ్రా తీస్తారన్నారు.. అనంతరం దరఖాస్తులను పరిశీలించి విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ వీపీ గౌతమ్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ బుధవారం నాటి జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో గవర్నర్ పర్యటనపై కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. బుధవారం మ.2.30 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం నుండి ఎస్ఎస్పీ అతిథి గృహానికి చేరుకుంటారని, అక్కడి నుండి మ. 3.00 గంటలకు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చేరుకొని, కళాశాలలో విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతారని అన్నారు. వైద్య బృందం అందుబాటులో ఉంచాలని, ఎస్ఎస్పీ అతిథి గహం, కిట్స్ కళాశాల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని, రూట్ మ్యాప్ రూపొందించి, ఎలాంటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్.శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి.మాలతి, ఏసిపిలు బస్వారెడ్డి, ప్రసన్నకుమార్, జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా రవాణాధికారి కిషన్‌రావు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, తహశీల్దార్లు శైలజ, సుమ, అధికారులు పాల్గొన్నారు.

19న చిరుమర్రిలో సుందరయ్య వర్ధంతి

నవతెలంగాణ - ముదిగొండ : మండలపరిధిలో చిరుమర్రి గ్రామంలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల19న ఉద్యమాల నిర్మాత, సిపిఐ(ఎం) నాయకులు, అమరవీరుడు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించనున్నారు. గ్రామంలోని పార్టీ ఆధ్వర్యంలో నూతన గద్దెను నిర్మాణంతో పాటు, జండా ఆవిష్కరణ, బహిరంగసభ నిర్వహించేందుకు సిపిఐ(ఎం) గ్రామ నాయకులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాన్ని ఎర్రనితోరణాలు, ఎర్రజెండాలతో ఎరుపుమయంతో సిద్ధం చేసేందుకు పార్టీ నాయకులు పనిలో నిమగ్నమయ్యారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరుకానున్నారు. వక్తలుగా రాష్ట్ర నాయకులు పొలడుగు భాస్కర్, పోతినేని సుదర్శన్‌రావు, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు బండి రమేష్, వాసిరెడ్డి వరప్రసాద్, బండి పద్మ, బుగ్గవీటి సరళ, మచ్చా లక్ష్మి, చింతలచెరువు కోటేశ్వరరావు, బట్టు పురుషోత్తంలు పాల్గొనున్నారు. సిపిఐ(ఎం)లో పలు పార్టీల నుండి కార్యకర్తలు, నాయకులు భారీగా చేరనున్నారు.

విద్యుద్ఘాతంతో మొక్కజొన్న పంట దగ్ధం

నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

నవతెలంగాణ - ఎర్రుపాలెం

విద్యుత్ తీగలు ఒక దానికి ఒకటి తగలడం వలన విద్యుత్ షాక్‌తో 5 ఎకరాలలోని మొక్కజొన్న పంట ఖాళీ బూడిదై పోయిందని రైతులు వాపోయారు. మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామ పంచాయతీ సమీపంలో 148, 149, సర్వే నెంబర్‌లో గల ఐదు ఎకరాల భూమిలో తుళ్లూరు చెన్నయ్య పాలెం నరసింహారావు, కొల్లు చంద్రమల్లేశ్వరరావులు కౌలుకు తీసుకొని రైతులు మొక్కజొన్న పంటను సాగు చేసినట్లు రైతులు తెలిపారు. రైతులు తెలిపిన వివరాల మేరకు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో విద్యుత్ తీగలు ఒక దానికి ఒకటి తగలడం వలన 5 ఎకరాలలోని మొక్క జొన్న పంట ఆరు గాలం కష్ట పడి పండించిన పంట చేతికి వచ్చిన తరుణంలో తగల బడటం జరిగిందని కన్నీటి పర్వంతమయ్యారు. సంబంధిత అధికారులు కాలిపోయిన మొక్కజొన్న పొలాన్ని సందర్శించి పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి నష్ట పరిహారం అందించాలని కౌలు రైతులు వేడు కుంటున్నారు.

ఏదులాపురం పీఏసీఎస్ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్

నవతెలంగాణ- ఖమ్మంరూరల్

మండల పరిధిలోని ఏదులాపురం పీఏసీఎస్ చైర్మన్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదలయింది. ఎన్నికల అధికారి కిషోర్ ఎన్నికల నోటిఫికేషన్‌ను సంఘం కార్యాలయంలో మంగళవారం అంటించారు. అవినీతి ఆరోపణలతో గత చైర్మన్ ఏనుగు ధర్మారెడ్డిని తొలగించారు. దాదాపుగా ఏడాదిన్నరగా సంఘం చైర్మన్ పదవి ఖాళీగా ఉండటం వల్ల వైస్ చైర్పర్సన్‌గా ఉన్న పూరడి హైమావతిని ఇంచార్జ్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఖాళీగా ఉన్న చైర్మన్ ఎన్నిక కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 20వ తేదీన చైర్మన్ ఎన్నికకు ఎన్నిక నిర్వహిస్తారు. సంఘంలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉన్నారు.వీరు ఛైర్మన్ ను ఎన్నుకోనున్నారు.

ఈనెల 20వ తేదీన ఎన్నిక

ఈనెల 20వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ,11 గంటల నుంచి 11.30 గంటల వరకు నామినేషన్ల పరిశీలన,12 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, మధ్యాహ్నం 2.30 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా విడుదల చేస్తారు.ఒక్కరి కంటే ఎక్కువ మంది పోటీలో ఉంటే మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు ఎన్నిక నిర్వహిస్తారు.5.30 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. 20వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ కు వినతి

నవతెలంగాణ-నేలకొండపల్లి

మండలంలోని భైరవునిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని భైరవునిపల్లి సర్పంచ్ పెదపాక గురవమ్మకు మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీసభ్యులు కెవి రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక 2006లో వామ పక్షాల ఒత్తిడితో తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్రలో భాగంగా ఏటా బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ పనిలో కఠిన నిబంధనలు పెట్టి ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెదపాక భాస్కరరావు, పెద్దపాక మల్లేశ్వరరావు, పుల్లయ్య, గుండపనేని తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు రెండు ఎకరాల మొక్కజొన్న పంట దగ్ధం

నవతెలంగాణ - బోనకల్

రాయన్నపేట గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన రెండు ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా ఖాళీ మంగళవారం బూడిదయింది. దీంతో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం రాయన్నపేట గ్రామానికి చెందిన వడ్డెబోయిన పానకాలు రెండు ఎకరాలను కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంటను సాగు చేశాడు. కంకి కోసి పొలంలోనే ఉంచాడు. అయితే పానకాలు పొలం పక్కనే ఓ రైతు తన పొలంలో గల చెత్తకు నిప్పు పెట్టాడు. దీంతో ఆ మంటలు వ్యాపించుకుంటూ వచ్చి పానకాలు పొలంలో గల మొక్కజొన్న కంకికి మంటలు అంటుకున్నాయి. దీంతో పంట మొత్తం పూర్తిగా దగ్ధమైంది. దీంతో తనకు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు కన్నీరు పెడుతున్నాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

రైతులకు తప్పని ఆర్థిక భారం !

తగ్గిన దిగుబడులు, ధాన్యంలో కోత విధిస్తున్న మిల్లు యాజమాన్యం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ.2060, కామన్ రకాలకు రూ. 2040 చెల్లిస్తుండగా వీటిలో క్వింటాల్‌కు ధాన్యం కాంటా పెట్టి లోడు వేసినందుకు హమాలీలకు రైతులు క్వింటాలుకు రూ.50 చెల్లిస్తున్నారు. అంతే కాకుండా తాడిపత్రి కడితే రూ.500 లారీకి రైతులే చెల్లించాలి. అదీకాక రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి అయిన తర్వాత లారీ బాడీలో నిల్వ ఉన్న ధాన్యాన్ని కిందకు ఓడ్చినందుకు లారీకి రూ.200 హమాలీలకు రైతులే చెల్లించాలని, ఈ ప్రకారం కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు రైతుల నుండి డబ్బులను వసూలు చేస్తున్నారు. ఈ లెక్కన సుమారు క్వింటాలుకు 60 రూపాయలు రైతు చెల్లిస్తున్నాడు. క్వింటాలుకు రెండు కిలోల వరకు మిల్లు యాజమాన్యం తరుగు పేరుతో కట్ చేస్తున్న పరిస్థితి. గత వర్షాకాలం ఎలాంటి కటింగు లేకుండా దిగుమతి చేసుకున్న మిల్లు యాజమాన్యం రబీ లో తన పందాను మార్చుకుంది. కటింగ్ తోనే లాభాలు అన్న విషయం దష్టి లో పెట్టుకొని చిన్నగా కటింగ్ లను స్టార్ట్ చేసింది. ఈ లెక్కన క్వింటాలుకు మరో 40 రూపాయలను రైతు నష్టపోతున్నాడు. మొత్తంగా రైతు క్వింటాల్‌కు వంద రూపాయలను కోల్పోతున్నాడు. ఎం టి యు వెయ్యి పది రకాన్ని కామన్ గా తీసుకుంటున్నారు. కాటన్ దొర సన్నాలుగా చెప్పుకునే 1010 పది రకాన్ని ఇప్పుడు మిల్లర్లు కామన్ రకంగా స్వీకరిస్తున్నారు. తాతల కాలం నుండి ఈ రకాన్ని ఏ గ్రేడ్‌గా స్వీకరించిన ప్రభుత్వం ఇప్పుడు మాత్రం కామన్ రకంగా రైస్ మిల్లర్లు తీసుకుంటున్న కిక్కురు మనకుండా ఉంటున్నారు. టెక్నికల్ టీం కూడా దీనిని కామన్ గానే పరిగణించాలని మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం ప్రకటించడం రైతును కోలుకోలేని దెబ్బతీసింది. ఏ రకం ధాన్యాన్ని అయి నా రైతు నాటక ముందే ఆ రకం ధాన్యాన్ని ప్రభుత్వం ఎలా ఏ రకం క్రింద ఖరీదు చేస్తుందో పేర్కొం టుంది. పంటకాలం పూర్తి అయినా తరువాత ఖరీదుల సమయంలో వెయ్యి పది రకాన్ని కామన్ వెరైటీగా పేర్కొనడం సమంజసం కాదని రైతులు అంటున్నారు.

దిగుబడులు గణనీయంగా తగ్గాయి

వడగళ్ల వాన అకాల వర్షాల వల్ల ఈసారి దిగుబడును గణనీయంగా తగ్గాయి. ఎగరానికి 20 కింటాల ధాన్యం కూడా వెళ్లడం లేదు. ఈ సమయంలో వెయ్యి పది రకాన్ని కామన్ గా ప్రకటించడం విచారకరం. అంతేకాక క్వింటాలకు 60 రూపాయలు హమాలి రెండు కేజీల కటింగ్ ద్వారా 40 రూపాయలు కామన్ గా ప్రకటించడం వల్ల మరో 20 రూపాయలు రైతులు నష్టపోతున్నారు. ఇంకా ధాన్యం కంటాలు వేసిన కుట్టడానికి సుతిలి దారం కోసిన ధాన్యాన్ని సుమారు ఐదు రోజులపాటు పట్టాల కింద ఆరబోసిన పట్టాల కిరాయి ఇవన్నీ కలిపి ఎకరానికి సుమారు 3000 పైబడి ఖర్చు వస్తుంది. రైతు బాగుపడే కాలం ఎప్పుడో పోయింది గతిలేక వ్యవసాయం చేస్తున్నాం. ప్రభుత్వాలు రైతుల పరిస్థితిని గమనించి అందుకు తగ్గట్టుగా ప్రణాళికలను రూపొందించాలి.



\- బెల్లం సౌందర్య మహిళ రైతు చల్వాయి

నష్టాలే మిగులుతున్నాయి

వర్షాకాలంలో తెగుళ్ల చీడపీడలు వర్షాల వల్ల దిగుబడులు తగ్గగా ఈసారి రబీలో వడగళ్ల వానలు అకాల వర్షాలు రబీ వంటను నాశనం చేశాయి. రవిలో దాన్యం అధికంగా పండి దిగుబడి అధికంగా వస్తుంది మంచి లాభం వస్తుంది అనుకుంటే ఆశ నిరాశ అయింది. ప్రభుత్వం పట్ట నష్టపరిహారం సర్వే చేసిన పరిహారం రాకపోవడం రైతులను మరింత కొంగదీసింది. గతంలో ప్రభుత్వం ఎంతోకొంత పరిహారం అందించేది. గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి పరిహారం పంటలకు అందించకపోవడం బాధాకరం.



\-పెద్దాపురం ఓదెలు రైతు

అగ్రకుల పార్టీలకు కొమ్ముకాస్తున్న కలెక్టర్

ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

అగ్రకుల పార్టీలకు కొమ్ముకాస్తున్న కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు కొత్తూరు రవీందర్ డిమాండ్ చేశారు మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ గారు ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలోని జిల్లా కలెక్టర్లకు భారత రాజ్యాంగాన్ని ప్రజలకు ఉచితంగా ప్రింట్ చేసి పంచాలి మరియు భారత రాజ్యాంగంపై యువకులకు శిక్షణ కూడా ఇవ్వాలని భూపాలపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌక్ లో ధర్నా నిర్వహించి అనంతరం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం కోసం వెళ్తే కలెక్టర్ మమ్మల్ని చాలా అవమానపరిచడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనీ అన్ని జిల్లాల కలెక్టరర్లు కూడా చేయని అవమానం కలెక్టర్ బవేష్ మిశ్రా అవహేళన చేస్తూ మీరు ఈ భారత రాజ్యాంగం బుక్ గురించి ఇవ్వాల్సిన అవసరం కూడా లేదన్నారు.భారత రాజ్యాంగం అనేది ప్రతి వారికి తెలుసు అది సోషల్ మీడియాలో గూగుల్, నెట్ లో ఉన్నది దానిని అందరూ డౌన్లోడ్ చేసుకోవాలని ప్రజలకు ఉచిత సలహా ఇచ్చారు అదేంటి జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అయి ఉండి అలా అంటున్నారు అంటే ఈ జిల్లాలో ఎంతమంది మీ పార్టీ కార్యకర్తలు ఉన్నారు ఒక్కొక్కరు వెళ్లి జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో మీరే స్వయంగా వెళ్లి ఈ భారత రాజ్యాంగ పుస్తకాలను పంచి నాకు వచ్చేవారం కలవండి అప్పుడు మీ వినతి పత్రాన్ని తీసుకుంటానన్నారు. కండె రవి మాట్లాడుతూ... రిప్రెంటేషన్ తీసుకోను మీరు అలా ఉండండి పక్కకు వెళ్ళండి అని దురుసుగా మాట్లాడారన్నారు. ప్రజలకు న్యాయం చేయాల్సింది పోయి నియంత లా పవర్తిస్తున్నాడని అన్నారు. రాజ్యాంగంను ప్రింట్ చేసి ఉచితంగా పౌరులందరికీ పంపిణీ చేయాలని అన్ని జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం ఇచ్చామన్నారు. తమను అవమానపరిచిన జిల్లా కలెక్టర్ క్షమాపణ చెప్పాలన్నారు. లేదంటేమ కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేపడతామనానరు. చిట్యాల శ్రీనివాస్ , మంగళంపల్లి రాజ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ధర్మసమాజ్ పార్టీ ప్రచారకర్తలు రవీందర్, దశరథం, రాజ్ కుమార్ అశోక్ వేణు తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డుకట్టేది ?

బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు ధన దహానికి అధికారులు అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా యువ మోర్చా ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం మలుగు జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్‌కు వినతి పత్రం అందించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్య పేద మధ్యతరగతి కుటుంబాలకు దూరమవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అభివద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వలన మరొకవైపు ప్రభుత్వ పాఠశాలలో నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. ఫలితంగా పేద మధ్య తరగతి తల్లిదండ్రులు రెక్కల కష్టాన్ని ధారపోసి విద్యను కొనుక్కోవలసి వస్తుందని అన్నారు. నాణ్యమైన విద్య కుల మత వర్ణ వర్గ ఆర్థిక భేదాలు లేకుండా విద్యార్థులందరికీ సమానంగా అందాలనే ఉద్దేశంతో భారతీయ జనతా యువ మోర్చ పలు డిమాండ్లు నెరవేర్చాలని కోరుతోందన్నారు. ప్రవేటు కార్పొరేట్ విద్యాసంస్థలం అధిక ఫీజులను అరికట్టే విధంగా కొత్త ఫీజు నియంత్రణ చట్టాన్ని ఏర్పాటు చేసి కఠినంగా అమలు చేయాలన్నారు. ఫీజు రెగ్యులారిటీ కమిటీలను బలపోతం చేస్తూ ప్రజాభిప్రాయల సేకరణతో నివేదికలను రూపొందించి కార్పొరేట్ ప్రైవేట్ ఫీజు దోపిడీని అరికట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల బయట విద్యాసంస్థలు విద్యార్థుల నుండి తీసుకున్న ఫీజు పట్టికలో నోటీసు బోర్డులో పెట్టాలని,విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మార్చిన పుస్తకాలు యూనిఫామ్ లు స్టేషనరీ వస్తువులను అమ్ముతున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం తరగతులు మొదలైన మూడు నాలుగు నెలల వరకు కూడా పుస్తకాలు యూనిఫాంలో అందడం లేదని, ఈ సంవత్సరం నుంచి ముందుగానే అన్ని అందుబాటులో ఉండే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మన ఊరు మనబడి కార్యక్రమానికి నిధులు విడుదల చేసి మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యలో ఖాళీగా ఉన్న టీచింగ్ డిఇఓ ఎంఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న పథకం అందించాలని, ప్రభుత్వ పాఠశా లల్లో మెరుగైన మౌలిక ఆధునిక వసతులు కల్పిస్తూ విద్యాశాఖ అధికారాలు నిరంతరం పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వీర్యం కాకుండా కాపాడాలన్నారు. తదితర సమస్యలు పరిష్కరించి విద్యారంగ బలోపేతానికి పాటుపడాలని అన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా కార్యదర్శి శ్రీమంతుల రవీంద్ర చారి, కార్యాలయ కార్యదర్శి చల్లూరు మహేందర్, ములుగు మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్, యాదవ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, బాణాల రాజకుమార్ తాడ్వాయి మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు మాదారి శ్రీకాంత్ రెడ్డి, రంజిత్, అజ్మీర కిషోర్, నాయక్ జిల్లా కార్యదర్శి గుమ్మడేల్లి లక్ష్మణ్, కళ్లెపు ప్రవీణ్, పాలకుంట తదితరులు పాల్గొన్నారు.

